www.jananinadam.com

Follow :

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి: 1 సంచిక: 280

Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad.

బుధ వారం 14-05- 2025 ➤ పేజీలు : 8 ➤ వెల : రూ.2.00

## జిల్లా పౌరసంబంధాల అధికారిగా యం. కలష్ణమూర్తి బాధ్యతల స్వీకరణ



జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి13: జిల్లా పౌరసంబంధాల అధికారిగా యం. కృష్ణమూర్తి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ లను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ప్రస్తుతం ఓ.డి.పై జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పని చేస్తుండగా పూర్తి అదనపు బాధ్యతలతో ఇక్కడకు వచ్చారు.



కుడితిలో పడ్డ ఎలుకలా

## పాక్ పరిస్థితి

సైన్యానికి, ఉగ్రవాదులకు తలొగ్గే దుస్థితి

బలూచీ ఉద్యమం

న్యూఢిల్లీ,మే13 : పాక్ పరిస్థితి ఇప్పుడు కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యింది. భారత్ ప్రతిదాడితో ఇక ముమ్ముందు సాహసం చేసే పరిస్థితి లేకుండా చేసుకుంది. ఉగ్రవాదులకు తర్ఫీదు ఇవ్వడం, ఉసిగొల్పడం ద్వారా భారీ మూల్యం చెల్లించుకుంది. ఇకపోతే పాకిస్థాన్‌లో ప్రజా ప్రభుత్వం కంటే మిలటరీనే శక్తిమంతమైనది. సైన్యాన్ని ధిక్కరించి పాక్ ప్రధానమంత్రులు పదవిలో కొనసాగలేరని గతంలో అనేకమార్లు రుజువయ్యింది. గతంలో ఎంతో మంది సైన్యాధ్యక్షులు ప్రధానమంత్రులను తొలగించి పాలనా పగ్గాలు చేపట్టారు.



2వ పేజీలో...

ధర్మ సంస్థాపన కోసం

## ఆయుధం పట్టాల్సిందే

- సైనికులకు సెల్యూట్ చేసి ముచ్చటించిన ప్రధాని

చండీఘడ్,మే13 : ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం.. మన సంప్ర దాయం.. మన విధానమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. మన సైన్యం చూపిన శక్తి సామర్థ్యాలు భావితరాల కు గొప్ప ప్రేరణ అని ఆయన అభివర్ణిం చారు. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ తాను సెల్యూట్ చేస్తున్నార న్నారు. వీర సైనికుల పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం.. ప్రపంచమంతా మార్మోగు తోందని తెలిపారు. మంగళవారం పంజాబ్‌లోని అదంపూర్ ఎయిర్‌బేస్‌ను ప్రధాని మోదీ సందర్శించారు.



2వ పేజీలో...

అమృత్‌సర్‌లో ఘోరం

కల్తీ మద్యం తాగి

15 మంది కూలీల

## మృతి

- మృతుల్లో ఎక్కువ మంది ఇటుక బట్టీలలో పనిచేసే కార్మికులే
- ప్రధాన నిందితుడు ప్రభ్‌జిత్ సింగ్ సహా ఐదుగురి అరెస్ట్
- గతంలోనూ పంజాబ్‌లో కల్తీ మద్యం మరణాలు



2వ పేజీలో...

నష్టాలతో ముగిసిన

## స్టాక్ మార్కెట్లు

సెన్సెక్స్ దాదాపు 700 పాయింట్లు నష్టం

విద్యా సంవత్సరానికి ముందే ఏర్పాట్లు

అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు

హైదరాబాద్,మే13 : సంక్షేమ వసతి గృహాలలో మెరుగైన సేవలు అందించడానికి తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎస్ రామకృష్ణా రావు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. విద్యార్థులకు అందించే కాస్మోటిక్ ఛార్జీల చెల్లింపులను నేరుగా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్ లోకి జమ చేసేందుకు ప్రతిపాదన లను సిద్ధం చేయాలని ఆయన అధికారులకు సూచించారు.



2వ పేజీలో...

సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన

## వసతులు

ఫ్రీగా ఇస్తానంటే

## తీసుకోకపోవడం మూర్ఖత్వం

డొనాల్డ్ ట్రంప్

2వ పేజీలో...




మద్యం వ్యాపారుల..

## సంమా దందా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి (ప్రజా క్రాంతి) మే,13: మణుగూరు మండలంలో బెల్టుషాపులకు అడ్డగోలుగా మద్యం విక్రయస్తూ ప్రభుత్వ నిబంధ నలను తుంగలో తొక్కుతూ వైన్‌షాప్ యజమానులు కొత్తరకం దందాకు తెరలేపారని సామాజిక సేవకులు కర్నె బాబురావు ఆరోపించారు. మంగళవారం ఆయన మీడియా కు ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం నుండి మద్యం దుకాణాలను టెండర్ ద్వారా పొందిన మద్యం వ్యాపారులు వైన్ షాప్ లను సమయానుసరం తెరచి ఉంచకుండా కేవలం సాయంత్రం సమయంలో తెరిచి బెల్ట్‌షాప్‌ల ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధన మేరకు ప్రతి వైన్ షాప్ ఉదయం 10 నుండి సాయంత్రం 10 గంటల వరకు మద్యం విక్రయాలు జరపాలి. కానీ ఇవేమీ తమకు పట్టినట్లు వైన్ షాప్ నిర్వాహకులు షాపులకు వచ్చిన మద్యం

- ఇష్టరాజ్యంగా వైన్స్ షాప్‌ల నిర్వహణ
- సమయ పాలనకు మంగళం
- బెల్టుషాపులే ఫుల్లు.. వాటి కోసమే వైన్ షాప్‌లు..
- అడ్డగోలుగా మద్యం విక్రయాలు
- ధనార్జనే ధ్యేయంగా దండుకుంటున్న వ్యాపారులు
- మామూలు'గా తీసుకుంటున్న అధికారులు
- తనిఖీలను మరచిన ఎక్సైజ్ అధికారులు
- వారి కనుసన్నలోనే మద్యం విక్రయాలు





2వ పేజీలో...

ఆపరేషన్ సిందూర్‌తో

## భారీగా నష్టం

మెల్లగా వాస్తవాలు అంగీకరిస్తున్న పాక్

11మంది సైనికులు చనిపోయారన ఆర్మీ వెల్లడి

ఇస్లమాబాద్,మే13 : పహల్గామ్ దాడి తర్వాత భారత్ తీసుకున్న చర్యల కారణంగా పాకిస్తాన్ భారీ నష్టాలను చవిచూసింది. ఆపరేషన్ సిందూర్‌లో, పాకిస్తాన్‌లో పెంచి పోషించిన అనేక మంది భయంకరమైన ఉగ్రవాదులను నాశనం చేశారు. ఆ తర్వాత పాక్ భారత్ పై దాడి చేసింది. భారత్ జరిపిన ప్రతీకార దాడుల్లో చాలా మంది పాకిస్తాన్ సైనికులు మరణించారు. పాకిస్తాన్ స్వయంగా దీనిని అంగీకరించింది. భారత సైన్యం జరిపిన దాడిలో 11 మంది పాకిస్తాన్ సైనికులు మరణించగా, 78 మంది గాయపడ్డారని పాకిస్తాన్ ఆర్మీ మీడి యా విభాగం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. పహల్గామ్ దాడి తర్వాత ఉగ్రవాదులను నిర్మూలిస్తామని భారత్ ప్రతిజ్ఞ చేసి ఆపరేషన్ సిందూర్ ప్రారంభించినప్పుడు భారత్, పాకిస్తాన్ మధ్య సైనిక ఘర్షణ జరిగింది. ఈ దాడిలో చాలా మంది పాకిస్తాన్ సైనికులు మరణించారు. డాన్ వార్తాపత్రిక ప్రకారం, మరణిం చిన పాకిస్తాన్ ఆర్మీ సైనికులలో నాయక్ అబ్దుల్ రెహ్మాన్, లాన్స్ నా యక్ దిలావర్ ఖాన్, లాన్స్ నాయక్ ఇక్రముల్లా, నాయక్ వకార్ ఖలీద్, సిపాయి ముహమ్మద్ ఆదిల్ అక్బర్, సిపాయి నిసార్ ఉన్నారు. భారత్ చేప ట్టిన ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్ లోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ధ్వంసం చేసింది. వైమానిక దాడిలో అనేక ఉగ్రవాద శిబిరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు, ఆపరేషన్ సింధూర్‌పై పాకిస్తాన్ ప్రభుత్వం, పాకిస్తాన రాజకీయ నేతలు తప్పుడు కథనాలను చెబుతూనే వస్తున్నారు. ఈ యుద్ధంలో పాకిస్తాన్ విజయం సాధించిందంటూ పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చెప్పాడు. మరోవైపు, పాక్ వ్యాప్తంగా విక్టరీ ర్యాలీలు తీస్తున్నారు. ఈ ర్యాలీ ల్లో మాజీ క్రికెటర్ అఫ్రిదితో పాటు - పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. భారత్ ఓ వైపు క్లియర్‌గా శాటిలైట్ చిత్రాలతో పాకిస్తాన్‌కి జరిగిన నష్టాన్ని

# మద్యం వ్యాపారుల నయా దందా...

మొదటిపేజీ తరువాయి...

అందుబాటు లో లేకుండా కేవలం బెల్టు షాపులకు మాత్రమే పరిమితం చేస్తూజేబులు నింపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వినియో గదారునికి అందుబాటులో ఉ ండవలసినసమయంలో సైతం నిర్వాహ కులు వైన్ షాపులకుతాళం వేసి ఉంచడంతో వైన్స్‌కొనుగోలు చేయడాని కి వచ్చిన వారందరూ తిరిగి బెల్టుషాపుల వైపు వెళ్తున్నారని ప్రత్యక్షంగా వైన్ షాప్ నిర్వాహకులే బెల్టు షాపులనుప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఒకవేళ వైన్ షాప్ తెరిచి ఉన్నా ప్రముఖ కంపెనీలకు చెందిన బీర్లు స్టాక్ లేదంటూ నిర్వాహకులు సమాధానం ఇస్తున్నారని, వైన్‌షాప్‌లో అమ్మ వలసిన బీర్లు అక్కడ దొరకకపోవడమే కాకుండా ఎక్కువ రేటుకు బెల్ట్ షాపుల్లో లభించడంతో చేసేదేమీలేక అధిక ధరలకు బెల్ట్‌షాప్‌లో మద్యం కొనుగోలు చేసి ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. సమయపలన పాటించని వైన్ షాపులపై తనిఖీలు నిర్వహించకుండా ఎక్సైజ్ అధికారులు శోధ్యం చూస్తున్నారని ధ్వజమెత్తరు.ఎమ్మార్పీ కన్నా అధిక ధరలకు అమ్ముతూ అందినకాడికి దండుకుంనెందుకు పోటీపడి వైన్‌షాపులను దక్కించుకున్న వ్యాపారులు దానిని తిరిగి రాబట్టుకునేందుకు ఇష్టరాజ్యంగా వైన్స్ షాప్ లను నిర్వహిస్తున్నారనీ, క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షణ లేకపోవడమే మద్యం వ్యాపారుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నదన్నారు.

మొదటిపేజీ తరువాయి...

మండలంలో వందల సంఖ్యలో బెల్ట్‌షాపులు ఉన్నాయంటే వారి అక్రమ మద్యం వ్యాపారాన్ని ఏరీతిలో సాగిస్తున్నారో అర్థమవుతుంద న్నారు. ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం తోనే అడ్డగోలుగా మద్యం విక్రయాలుజరుపుతూ ధనార్జనే ధ్యేయంగా వ్యాపారులు దండుకుంటున్నారని బాబురావు విమర్శించారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఒకటిగా ఉన్న ఎక్సైజ్ శాఖ పినపాక నియోజకవర్గం లో అసలు పనిచేస్తుందా లేదా అన్న అనుమానాలకు దారి తీసేలా వారి పనితీరు ఉ ందన్నారు.బెల్ట్,వైన్స్ షాపుల్లో నిర్భయంగా అధిక ధరలతో లిక్కర్ అమ్మకాలు సాగిస్తుంటే ఎక్సైజ్ అధికారుల యంత్రాంగం మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడం ఏమిటని, వారి మౌనం దేనికి సంకేతం అని ప్రశ్నించారు.నియోజకవర్గం వ్యాప్తంగా మద్యం దందా జోరుగా సాగుతున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ విజిలెన్స్ అధికారులకు మాత్రం కానరాకపోవడం అనుమానాలకు తావిస్తుందన్నారు. కనీసం అధికారులు మద్యం దందా కట్టడిని మరిచారని,లిక్కర్ అక్రమ దందాను అరికట్టాల్సిన విజిలెన్స్ అధికారులు పట్టించుకోవడం లేదన్న విషయం స్పష్టమవుతోందన్నారు.జిల్లా స్థాయి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మిక దాడులకు దిగకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఊరూరా బెల్ట్‌షాపులు కొనసాగుతున్నా పట్టించుకోవడం లేదని, గుడుంబా తయారీదారులను నియంత్రించేందుకంటూ కాలం పొద్దుపుచ్చే విధులు, విధానాలు అనేఎక్సైజ్ అధికారులు మద్యం దందా ను కూడ నియంత్రించాలని ఆయన కోరారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు మండలంలోజరుగుతున్న మద్యం నయా దందాపై దృష్టి పెట్టి, మద్యం దందా ను కట్టడి చేసే విధంగా చర్యలు చేపట్టాలని, వైన్ షాపులు సమయ పాలన పాటించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిచో ఈ అక్రమ మద్యం విక్రయాలు, సమయ పాలన పాటించని వైన్ షాపులపై ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.



## సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన వసతులు

మొదటిపేజీ తరువాయి...



డెబిట్ కార్డు తరహాలో ఒక స్మార్ట్ కార్డును అందించడం వల్ల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన ఏర్పడుతుందని ఆయన అన్నారు. మంగళవారం సచివాలయంలో సీఎస్ రామకృష్ణారావు అధ్యక్షతన రాష్ట్రంలోని ప్రభుత్వ సాంఘిక, గిరిజన, మైనారిటీ- వసతి గృహాల నిర్వహణపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. రాష్ట్రంలోని వివిధ సోషల్ వెల్ఫేర్, మైనారిటీ- వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ హాస్టల్స్ సౌకర్యాలపై చర్చించారు. రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ వసతి గృహాలకు సరిపడ నాణ్యమైన సరుకులు, విద్యార్థుల టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్, బెడ్ షీట్లు, కార్పేట్స్, స్కూల్ బ్యాగ్స్ తదితర సామగ్రి సమకూర్చుకునేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇక వారికి అందించే సరుకుల క్వాలిటీ విషయంలో ఎలాంటి రాజీపడొద్దని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని, అందుకు తగ్గట్టుగా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని సీఎస్ రామకృష్ణారావు అధికారులకు సూచించారు.

## అమృత్‌సర్‌లో ఘోరం.. కల్తీ మద్యం తాగి 15 మంది కూలీల మృతి

మొదటిపేజీ తరువాయి...



అమృత్‌సర్ : పంజాబ్‌లోని అమృత్‌సర్ జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మజీతా ప్రాంతంలోని నాలుగు గ్రామాలలో కల్తీ మద్యం సేవించి 15 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు మంగళవారం వెల్లడించారు. మృతులలో అత్యధికులు ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కార్మికులేనని, భంగాలీ, మరారీ కలాన్ థెర్వాల్, పాతల్‌పురి గ్రామాలకు చెందిన వారని అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ప్రధాన నిందితుడు ప్రభ్‌జిత్ సింగ్‌ను అరెస్టు చేసినట్లు అమృత్‌సర్ రూరల్ పోలీసులు వెల్లడించారు. కల్తీ మద్యం సరఫరా వెనుక ప్రభ్‌జిత్ సింగ్ సూత్రధారి అని తేలిందన్నారు. దీంతో పలు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రభ్‌జిత్ సింగ్ సోదరుడు కుల్బీర్ సింగ్ అలియాస్ జగ్గూ, సాహిబ్ సింగ్ అలియాస్ సరాయ్, గుర్జంత్ సింగ్, జీతా భార్య నిందర్ కౌర్‌లను కూడా అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం.. బాధితులందరూ ఆదివారం సాయంత్రం ఒకే షాపులో మద్యం కొనుగోలు చేసినట్లు తేలిందని అధికారులు వెల్లడించారు. వీరిలో కొందరు సోమవారమే మరణించగా, స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వకుండానే దహన సంస్కారాలు నిర్వహించినట్లు తెలిసింది. సోమవారం సాయంత్రం ఆలస్యంగా ఈ మరణాల గురించి సమాచారం అందడంతో దర్యాప్తు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. కల్తీ మద్యం నెట్‌వర్క్‌పై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు. పంజాబ్‌లో కల్తీ మద్యం మరణాలు ఇదే మొదటిసారి కాదు. మార్చి 2024లో సంగ్రూర్‌లో 24 మంది, 2020లో రాష్ట్రవ్యాప్తంగా 100 మందికి పైగా కల్తీ మద్యానికి బలయ్యారు. ఇదిలావుండగా, రాష్ట్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు చేపట్టిన 'యుధ్ నశియాన్ విరుధ్' కార్యక్రమం సోమవారంతో 72 రోజులు పూర్తి చేసుకుంది. ఈ కాలంలో 6,280 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, 10,444 మంది డ్రగ్ స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు పంజాబ్ పోలీసులు తెలిపారు.

## కుడితిలో పడ్డ ఎలుకలా పాక్ పరిస్థితి

మొదటిపేజీ తరువాయి...

అదే సమయంలో ఉగ్రవాద సంస్థలను కాదని స్వతంత్రంగా వ్యవహరించే పరిస్థితి సైన్యానికి కూడా లేదు. సైన్యాన్ని ఉగ్రవాదులు తమ అదుపులో పెట్టుకోగా, ప్రభుత్వాలను సైన్యం తన అదుపులో పెట్టుకుంటోంది. భారత్ ఉగ్రవాదులను మట్టుపెడితే వారికి పాక్ సైన్యం నివాళి అర్పించిందంటేనే ఎంతగా వారు దుస్థితిలో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. ఉగ్రవాదులను కట్టడి చేయాలనుకునే ప్రభుత్వాలకు మనుగడ ఉండదు. కొన్ని దశాబ్దాలుగా పాకిస్థాన్‌లో ఇదే పరిస్థితి ఉంది. ఫలితంగా పాకిస్థాన్ అన్ని విధాలుగా నష్టపోతోంది. ఆ దేశం ఆర్థికంగా దివాలా అంచున ఉంది. బయటి నుంచి ఆర్థిక సాయం అందని పక్షంలో పాక్ కుప్పకూలిపోతుంది. ఆర్థిక సంక్షోభం ఒకవైపు - అంతర్గత పోరు మరోవైపు ఆ దేశాన్ని కుంగదీస్తున్నప్పటికీ ఉగ్రవాదులు మతపరమైన ఉన్మాదంతో ఊగిపోతున్నారు. మరోవైపు పాకిస్థాన్‌లో దాదాపు 40 శాతం భూ భాగమైన బలూచిస్థాన్ స్వతంత్ర దేశంగా ఏర్పడాలని కోరుకుంటోంది. ఇందుకోసం బలూచీలు సుదీర్ఘ పోరాటం చేస్తున్నారు. ఈ తరుణంలో భారత్‌తో సయోధ్యకుమించిన మార్గం లేదు. అందుకే కాల్పుల విరమణకు పాక్ ముందుకు వచ్చింది. ఇందులో పాక్ రాయబేరమే ఎక్కువ. దానికి అంతర్జాతీయ మద్దతు కావాలి. రుణం కావాలి. అందుకే ట్రంప్ కాళ్లావేళ్లా పడి రుణం కోసం కాల్పుల విరమణకు సిద్దపడింది. అయితే ఇది అక్కడి ఉగ్రవాదులకు, సైన్యానికి రుచించకున్నా తప్పని పరిస్థితి. మన దేశం 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం చేసింది. అప్పుడే పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ విడిపోయి స్వతంత్ర దేశంగా ఆవిర్భవించింది. మనకు 1947లో స్వాతంత్యం÷-ర వచ్చిన తర్వాత రెండుసార్లు పాకిస్థాన్‌తో, ఒకసారి చైనాతో యుద్ధం చేయాల్సి వచ్చింది. 1971 తర్వాత భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు ఏర్పడటం, స్వల్ప స్థాయిలో దాడులు చేసుకోవడం మినహా పూర్తి యుద్ధం జరగలేదు. 1971లో జరిగిన యుద్ధం గురించి ఇప్పుడు అరవై ఏళ్ల వయసు ఉన్న వారికి కూడా పూర్తిగా తెలియదు. అయితే ఆనాడు బంగ్లాను కోల్పోయిన పాక్ ఇప్ఉడు మొండగా ముందకు వెళితే బలూచీని కూడా కోల్పోవడం ఖాయం. అందుకే బలూచీని కాపాడుకునే క్రమంలో కాల్పులకు దూరంగా ఉండడానికి కూడా ఓ కారణంగా చూడాలి.

## ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టాల్సిందే

మొదటిపేజీ తరువాయి...

ఈ సందర్భంగా సైనికులతో ఆయన మాట్లాడారు. అనంతరం సైనికులను ఉద్దేశించి ప్రసంగించారు. మన సైన్యం చేపట్టిన ఈ పరాక్రమం.. భారత్ సామర్థ్యానికి ప్రతి రూపమని పేర్కొన్నారు. భారత్ చూపిన ఈ పరాక్రమం.. త్రివిధ దళాల త్రివేణీ సంగమమన్నారు. పాకిస్థాన్‌కు భారత వాయుసేన తన సత్తా చాటిందంటూ ప్రశంసల జల్లు కురిపించారు. యుద్ధ క్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశామని.. ఈ జయ జయ ధ్వానాలు ప్రపంచమంతా విన్నదని ఆయన గుర్తు చేశారు. భారత్ మాతాకీ జై అనేది ప్రతీ పౌరుడి నినాదమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అణు బాంబు హెచ్చరికలను సైతం చిత్తు చేశామని చెప్పారు. దేశంలోని ప్రతీ పౌరుడూ గర్వపడేలా మీరు చేశారంటూ సైనికులను ఈ సందర్భంగా ప్రధాని మోదీ అభినందించారు. మీరందరూ చరిత్ర సృష్టించారంటూ సైనికులను వెన్నుతట్టి ప్రోత్సహించారు. మీ కోసమే నేను ఇక్కడికి వచ్చానని చెప్పారు. వీరులను చూసినప్పుడు జీవితం ధన్యమవుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.'భారత్ మాతాకీ జై' నినాదం శత్రువుల చెవుల్లో గింగిరాలు తిరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. అది శత్రువుల వెన్నులో వణుకు పుట్టించిందని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలని మన సైన్యం శపథం చేసింది. మన సైన్యం చూపిన శక్తిసామర్థ్యాలకు ఎన్ని ప్రశంసలు చేసినా తక్కువే. అణు బ్లాక్‌మెయిల్‌ను అపహాస్యం చేసింది. భారత శక్తిసామర్థ్యాలు చూసి నా జీవితం ధన్యమైంది. యుద్ధక్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశాం. ఆకాశం నుంచి పాతాళం వరకు ఆ నినాదం మార్మోగింది. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ సెల్యూట్ చేస్తున్నా. ప్రతి భారతీయుడు సైన్యానికి మద్దతుగా నిలబడ్డాడు. భారత సేనలకు కృతజ్ఞతలు చెప్తున్నాడు. ధర్మసంస్థాపన కోసం ఆయుధం పట్టడం మన సంప్రదాయం.. మన విధానం. మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచినవాని నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశాం అని ప్రధాని ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. ఆపరేషన్ సిందూర్, భారత్-పాక్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా మన భద్రతా బలగాలు ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించాయి. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ మే 9, 10వ తేదీల్లో దాడులకు యత్నించింది. అయితే వాటిని మన సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. దాయాది టార్గెట్ చేయాలని యత్నించిన వాటిలో ఆదంపుర్ వైమానిక స్థావరం కూడా ఒకటి. ఈ ఉదయం నేను ఆదంపుర్ ఎయిర్‌బేస్‌కు వెళ్లాను. అక్కడ మన పోరాటయోధులను కలిశాను. ధైర్యం, దృఢ సంకల్పానికి ప్రతిరూపంగా నిలిచేవారితో మాట్లాడటం ఒక ప్రత్యేక అనుభవం. మన దేశ రక్షణ కోసం బలగాలు చేసే ప్రతిచర్యకు ప్రజలందరూ ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటారని ఎక్స్ వేదికగా మోదీ



రాసుకొచ్చారు. అలాగే వారితో దిగిన చిత్రాలను షేర్ చేశారు. అక్కడికి వెళ్లి పాక్ చేసిన తప్పుడు సమాచారాన్ని తిప్పికొట్టారు. వాయుసేన సిబ్బందితో ముచ్చటించి భుజం తట్టారు. ఆపరేషన్ వివరాలను మోదీకి బలగాలు వివరించాయి. గంటన్నరకు పైగా ఆయన అక్కడే గడిపారు. ఆ సమయంలో ఆయన ధరించిన టోపీపై త్రిశూల్ చిత్రం కనిపించింది. ఆపరేషన్ సిందూర్ గురించి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన మరుసటిరోజు మోదీ ఈ పర్యటన చేపట్టారు. నిన్న ప్రధాని మాట్లాడుతూ.. భారత్ ప్రళయభీకర దాడులను తట్టుకోలేకే పాకిస్థాన్ చివరకు కాల్పుల విరమణ పేరుతో కాళ్లబేరానికి వచ్చిందని వెల్లడించిన సంగతి తెలిసిందే. నవయుగ యుద్ధంలో పాకిస్థాన్‌ను భారత్ మట్టి కరిపించిందని, వారు సరిహద్దుల్లో యుద్ధానికి దిగితే మనం వాళ్ల గుండె పైనే కొట్టగలిగామన్నారు. ఆ దేశ ప్రవర్తనను పరిశీలిస్తామని, ముున్ముందు ఏమాత్రం తేడా వచ్చినా ఊరుకోబోమని హెచ్చరించారు. పహల్గాంలో ఉగ్రవాదులు వికృత క్రూరత్వాన్ని ప్రదర్శించి.. కుటుంబ సభ్యుల ముందే అమాయక ప్రజలను చంపినందుకు ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్ర సౌధాలను కుప్పకూల్చి 100 మందికి పైగా పేరుమోసిన ఉగ్రవాదులను అంతమొందించినట్లు- ప్రకటించారు. ఆ దేశంతో చర్చలంటూ జరిగితే ఉగ్రవాద నిర్మూలన, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై మాత్రమేనని స్పష్టంచేశారు. భారతదేశాన్ని, ప్రజలను రక్షించుకోవడానికి ఎంతపెద్ద నిర్ణయం తీసుకోడాని-కై-నా వెనుకాడబోమని పాక్‌కు తేల్చిచెప్పారు. ప్రధాని మోదీ షేర్ చేసిన చిత్రాల్లో చెక్కు చెదరకుండా ఉన్న ఎస్-400 రక్షణ వ్యవస్థ కనిపించింది. ఆదంపుర్‌లోని ఎస్-400 స్థావరాన్ని ధ్వంసం చేశామని పాక్ ప్రచారం చేసింది. భారత్‌లోని కీలకమైన మౌలిక సదుపాయాలు, విద్యుత్తు.. సైబర్ వ్యవస్థలపై దాడి చేసి ధ్వంసం చేశామని చెప్పింది. ఇదంతా హేయమైన దుష్ప్రచారం అని భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తప్పుబట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ ఎయిర్‌బేస్‌కు వెళ్లి మోదీ దాయాది తప్పుడు ప్రచారానికి చెక్ పెట్టారు. అలాగే భద్రతాబలగాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఈ పర్యటన ద్వారా గట్టి సందేశం ఇచ్చారు.

## నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు



ముంబయి,మే13 : భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందంతో సోమవారం దూసుకెళ్లిన భారత్ సూచీలు.. మంగళవారం భారీ నష్టాలు చవిచూశాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం ఇందుకు కారణం. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, రిలయన్స్ వంటి షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ, ఇన్ఫోసిస్, రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్ కలిసి సెన్సెక్స్ దాదాపు 700 పాయింట్లు- క్షీణించడంలో భూమిక పోషించాయి. ఐటీ-స్టాక్స్‌లోనూ లాభాల స్వీకరణతో టీ-సీఎస్, ఇన్ఫోసిస్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 1300 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ 24,600 స్థాయి దిగువకు చేరింది. సెన్సెక్స్ 82,249.60 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 81,043.69 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1281.68 పాయింట్ల నష్టంతో 81,148.22 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 346.35 పాయింట్ల నష్టంతో 24,578.35 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి

మొదటిపేజీ తరువాయి...

మారకం విలువ 85.33గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ, టెక్ మహీంద్రా షేర్లు మాత్రమే లాభాల్లో ముగిశాయి. మిగిలిన షేర్లు నష్టాలు చవిచూశాయి. ఇన్ఫోసిస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎటర్నల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టీ-సీఎస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. నాలుగేళ్లలో ఎన్నడూ లేని రీతిలో నిన్న సెన్సెక్స్, నిఫ్టీ దూసుకెళ్లాయి. కానీ, ఎఫ్ఐఐ, డీఐఐలు కలిపి కొనుగోలు చేసింది రూ.2694 కోట్ల విలువైన ఈక్విటీ- షేర్లు మాత్రమే. రి-టైల్, హెచ్ఎన్ఐల కొనుగోళ్లు జరిపారు. ఈ నేపథ్యంలో నేడు గరిష్ఠాల వద్ద ప్రాఫిట్ బుకింగ్ కనిపించింది. అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో అంతర్జాతీయంగా పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. కానీ మన మార్కెట్‌కు నెగిటివ్‌గా మారింది. ఆ రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగితే భారత్‌కు పరోక్షంగా లాభమన్న అంచనాలు ఇన్నాళ్లు ఉన్నాయి. తాజా పరిణామాలు కొంతమేర దాన్ని నీరుగార్చాయి. భౌగోళిక ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో క్రూడాయిల్ ధరలు మళ్లీ క్రమంగా పెరుగుతున్నాయి. బ్రెంట్ క్రూడ్ 65 డాలర్ల స్థాయి వద్ద ట్రేడవుతోంది.చమురు దిగుమతులపై ఆధారపడే మన దేశానికి ఇది ప్రతికూల అంశం కావడం కూడా సూచీల నష్టాలకు మరో కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## ఆపరేషన్ సిందూర్‌తో భారీగా నష్టం

మొదటిపేజీ తరువాయి...

చూపిస్తుంటే, మరోవైపు తమకు ఏం కాలేదు, భారత్ తీవ్రంగా నష్టపోయిందని ఒక ఫేక్ ప్రచారాన్ని పాకిస్తాన్ చేస్తోంది. ఇదెలా ఉంటే, తాజాగా పాకిస్తాన్ ఉప ప్రధాని ఇషాక్ దార్ మాట్లాడుతూ.. భారత్ తమ 11 వైమానిక స్థావరాలపై క్షిపణి దాడి చేసినట్లు- అంగీకరించారు. భారతదేశంతో జరిగిన ఘర్షణల్లో పాకిస్తాన్ విమానాలు దెబ్బతిన్నట్లు- చెప్పాడు. పాకిస్తాన్ జెట్‌ని భారత్ కూల్చినట్లు స్పష్టమైన ఆధారాలతో వెల్లడించింది. అయితే, ఇషాక్ దార్ మాత్రం తమ జెట్ స్వల్పంగా దెబ్బతిన్నట్లు- అంగీకరించారు. భారత పైలట్ ఎవరూ కూడా పాకిస్తాన్ వద్ద లేరని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా పాకిస్తాన్ లోని చాలా కీలమైన ఎయిర్ బేస్‌లపై భారత్ తీవ్రంగా విరుచుకుపడింది. శనివారం తెల్లవారుజామున రావల్పిండిలోని నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌తో సహా సర్గోదా, రఫీకీ, జకోబాబాద్, స్కర్దు వంటి ఎయిర్ బేస్‌లపై విరుకుపడింది. మొత్తంగా భారత్ పాక్‌కి చెందిన 11 వైమానిక స్థావరాలను దెబ్బతీసింది. ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైన తర్వాత 35-40 మంది పాకిస్తాన్ సైనిక సిబ్బంది మరణించినట్లు- భారత డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ వెల్లడించారు.

## ఫ్రీగా ఇస్తానంటే తీసుకోకపోవడం మూర్ఖత్వం

మొదటిపేజీ తరువాయి...

ఢిల్లీ,:కోట్ల రూపాయల ఖరీదు చేసే విమానాన్ని ఉచితంగా ఇస్తానంటే వద్దని చెప్పడం మూర్ఖత్వం అవుతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఖతార్ పాలకులు డొనాల్డ్ ట్రంప్‌కు విలాసవంతమైన విమానాన్ని బహుమతిగా ప్రకటించారు. ఆ బహుమతిని స్వీకరించేందుకు ట్రంప్ తన సమ్మతి తెలిపారు. దీనిపై ప్రతిపక్ష డెమోక్రాట్‌లు విమర్శలు చేస్తున్నారు. జాతీయ భద్రతకు ప్రమాదకరం కావచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో విమనాన్ని గిఫ్ట్ అందుకోనుండటంపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి బహుమతిని వద్దని చెప్పడం ముర?త్వమే అవుతుందన్నారు. సోమవారం వైట్‌హౌస్ వద్ద గిఫ్టుకు సంబంధించి విలేకరులు అడిగిన ప్రశ్నలకు ట్రంప్ సమాధానాలు ఇచ్చారు. ఖరీదైన విమానాన్ని గిఫ్టుగా అందుకోవడం అనేది గొప్ప విషయంగా అభివర్ణించారు. 'వారు ఫ్రీగా జెట్ విమానం ఇస్తుంటే లేదు లేదు. నాకు ఫ్రీగా వద్దు. మీకు 1 బిలియన్ డాలర్లు లేదా 400 మిలియన్ డాలర్లు ఖరీదు కట్టిస్తా అని చెప్పాలా..? అని ప్రశ్నించారు. ఈ ఖరీదైన గిఫ్ట్ ద్వారా ఖతార్ రాయల్ ఫ్యామిలీ ఏమైనా లబ్ధి పొందనుందా..? భద్రతాపరమైన సమస్యలు తలెత్తవా..? అనే ప్రశ్నలకు ట్రంప్ అలాంటివేం జరగవని జవాబిచ్చారు. తాను ఇలాంటి ఆఫర్‌ను ఎప్పటికీ తిరస్కరించనని, ఉచితంగా ఖరీదైన విమానాన్ని ఇస్తున్నప్పుడు వద్దనడానికి తానేమైనా తెలివితక్కువ వాడినా..?' అని ప్రశ్నించారు. 'అధ్యక్ష కాలం ముగిసిన తర్వాత ఈ విమానాన్ని వ్యక్తిగతంగా వాడుకుంటారా..?' అన్న ఒక విలేకరి ప్రశ్నతో ట్రంప్ ఆగ్రహించారు. విమానాన్ని అధ్యక్ష లైబ్రరీకి ప్రదర్శన కోసం విరాళంగా ఇస్తానని చెప్పారు. కాగా డొనాల్డ్ ట్రంప్ ఈ వారంలో మధ్యప్రాచ్యంలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో ఖతార్ పాలక కుటుంబం విలాసవంతమైన 747-8 జంబో జెట్ విమానాన్ని బహుమతిగా ప్రకటించింది. ఆ బహుమతిని స్వీకరించేందుకు ట్రంప్ అంగీకారం తెలిపారు. అధికారులు ఆ విమానానికి అధ్యక్ష విమానం 'ఎయిర్‌ఫోర్స్ వన్'కు తగ్గట్టుగా కొన్ని హంగులు సమకూర్చనున్నారు. ట్రంప్ పదవీ విరమణ చేసేవరకు ఆ విమానాన్ని 'ఎయిర్‌ఫోర్స్ వన్' కు కొత్త వెర్షన్‌గా వాడుకునేలా ప్రణాళికలు చేస్తున్నారు. అయితే దీనిపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ట్రంప్ ఈ ఖరీదైన బహుమతిని స్వీకరించడంతోపాటు దాన్ని ఎయిర్‌ఫోర్స్ వన్‌గా వినియోగించాలనుకోవడం జాతీయ భద్రతాపరమైన ప్రశ్నలను లేవనెత్తుతుందని పలువురు డెమోక్రాట్‌లు విమర్శిస్తున్నారు.

# మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి13:** మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలని, ఉపాధ్యాయులతోనే సమాజ మార్పు సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ మండలం తీగల్పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్యతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్తమమైన, ఆదర్శనీయమైన సమాజ స్థాపనలో విద్యార్థులను సిద్ధం చేయవలసిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. విద్యార్థి సంపూర్ణ మూర్తిమత్వ సాధన కేవలం ఉ పాధ్యాయులతోనే జరుగుతుందని, మంచి ఉపాధ్యాయులు ఉత్తమ విద్యార్థులను తయారు చేయగలుగుతారని, సామర్థ్యాల పెంపుకై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి ప్రతి ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని, తాను నేర్చుకుంటూ విద్యాబోధన చేసినప్పుడే విద్యార్థులలో గుణాత్మకమైన మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు నూతనమైన విషయాలను తెలియజేస్తాయని, ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణలో అందిస్తున్న అంశాలను ఆకళింపు చేసుకొని పాఠశాల స్థాయికి తీసుకువెళ్ళి విద్యార్థులలో ఆశించిన మార్పుల సాధన లక్ష్యంగా పని చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సమగ్ర శిక్ష సమన్వయకర్తలు చౌదరి, సత్యనారాయణమూర్తి, కోర్స్ డైరెక్టర్ జి.రామన్న, రిసోర్స్ పర్సన్లు మహేష్, రాజేశ్వరి, రమేష్, రాజన్న, వివిధ మండలాలకు చెందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# స్వచ్ఛత పాటిస్తేనే సంపూర్ణ ఆరోగ్యం

## ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బోజ్జు పటేల్



**జననినాదం,జన్నారం13:** ప్రతి ఒక్కరూ పరిసరాల చుట్టూ స్వచ్ఛతను పాటించాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బోజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం జైబాపు...జైభీం...జై సంవిధాన్... కార్యక్రమాన్ని నిర్వహించారు. హరిత రిసార్ట్ నుండి బస్టాండ్ వరకు పాదయాత్ర చేపట్టి,శ్రమదానం నిర్వహించారు. రోడ్డుకు ఇరువైపుల గల చెత్త చేదారాన్ని తొలిగించారు. మురికి కాలువలను శుభ్రం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనాన్ని ప్రతి ఒక్కరు గడపాలంటే స్వచ్ఛతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.స్వచ్ఛత పాటిస్తేనే రోగాల బారిన పడకుండా ఉ ంటామని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజు పరిసరాలను శు భ్రంగా ఉంచుకోవాలని,చెత్త చేదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు.ప్లాస్టిక్ వల్ల భూకాలుష్యం పెరిగి తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. మహాత్మా గాంధీ,అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తితో హక్కుల సాధనకై పోరాడాలన్నారు. బీజేపీ మత రాజకీయాలను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు.రాజ్యాంగమే సర్వోత్తమైనదని ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని అనుసరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర జీసిసి చైర్మన్ తిరుపతి,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రెస్ క్లబ్ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**జననినాదం,జన్నారం 13:** జన్నారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రెస్ క్లబ్ భవనాన్ని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బోజ్జు పటేల్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధూలు జర్నలిస్ట్ లను అన్నారు.సమాజంలో జరుగుతున్న సంఘటనలను ప్రతి ఇంటికి చేరవేయడంలో జర్నలిస్ట్ నిత్యం కృషి చేస్తున్నారన్నారు. పెన్నునే ఆయుధంగా చేసుకొని సమాజంలో జరుగుతున్న అన్యాయాలను రూపుమాపడంలో విలేకరుల పాత్ర కీలకమైందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి జర్నలిస్టు కుటుంబానికి అందేలా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ



మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ నారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజఫర్ అలీ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అడవిలో పర్యటించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ యాదవ్



**జననినాదం,ఉట్నూర్ 13:** ఉట్నూర్ మండలంలోని బిర్సాయి పేట్ రేంజ్ పరిధిలోని అడవిలో సోమవారం రాత్రి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాజీ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్, ఎఫ్డీఓ రేవంత్ చంద్రతో కలసి పర్యటించారు. అక్కడ ఉన్న బేస్ క్యాంపును సందర్శించారు. బీర్సాయి పేట్ రిజర్వే ఫారెస్ట్ లో బుద్ధపూర్ణిమ సందర్భంగా పర్యటించి మూన్ లైట్ ను చూశారు. చందమామా వెలుగులో అధికారులతో కలిసి అడవిలో నడుచుకుంటూ జంతువుల కోసం ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. అటవీ జంతువుల కోసం చేపడుతున్న అభివఅద్ధి పై ఆరా తీశారు. జంతు, అటవీ సంరక్షణను అందరూ బాధ్యతగా తీసుకొని ముందుకు వెళ్లాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. వారి వెంట బోథ్ నియోజక వర్గంలోని ఆయా మండల నాయకులు ప్రీతం రెడ్డి, రవీందర్ రెడ్డి, కేదారేశ్వర్ రెడ్డి, రాహుల్ ముండే, ఇంద్రవెల్లి మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీరామ్ నాయక్, బీర్సాయి పెట్ డిప్యూటీ ఆర్వో ప్రియాంక, బిట్ ఆఫీసర్లు అజయ్, బేస్ క్యాంప్ సిబ్బంది ఉన్నారు.

# జిల్లాలో టి.బి. ముక్త్ భారత్ అభియాన్ పకడ్బంధీగా నిర్వహించాలి

## జిల్లా వైద్య-ఆరోగ్య శాఖ అధికారి హరీష్ రాజ్




**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి13:** దేశ వ్యాప్తంగా చేపట్టిన టి.బి. ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డావ హరీష్ రాజ్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రోగ్రామ్ అధికారులు, వైద్యాధికారులు, ఎం.ఎల్.హెచ్.పి., సూపర్వైజర్లు, టి.బి. నియంత్రణ అధికారులు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ టి.బి. ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం జిల్లాలో 19 నుండి ప్రారంభించడం జరుగుతుందని, ఈ కార్యక్రమం 100 రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. టి.బి. ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తొందరగా వ్యాధిని గుర్తించడం, సరైన చికిత్స అందించడం, ప్రజలలో మధుమేహం, హెచ్.ఐ.వి., క్యాన్సర్, గుండె, కిడ్నీ, కాలేయ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి పరీక్షలు చేయించడం జరుగుతుందని, జిల్లాలోని 100 శాతం ప్రభావిత ప్రాంతాలలో వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో ఆశా, ఆరోగ్య కార్యకర్తలు, ఎం.ఎల్.హెచ్.పి.ల ద్వారా ప్రభావిత వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి గ్రామంలోనే పరీక్షలు నిర్వహించేందుకు గాను 2 వాహనాలు కేటాయించి ఎక్స్రే, పరికరాలు, సాంకేతిక నిపుణులను అందుబాటులో ఉంచడం జరుగుతుందని, 60 సం,,ల పైబడిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 100 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో 10 వ్యాధి లక్షణాలలో జ్వరం, 2 వారాలకు మించి దగ్గు, ఛాతినొప్పి, ఆకలి మందగించడం, బరువు తగ్గిన, గవద బిళ్ళలు, వాపులు, తెమడలో రక్తం రావడం వంటి లక్షణాలు ఉన్నట్లయితే పరీక్షలు చేయడం జరుగుతుందని, వ్యాధి నిర్ధారణ అయి వారికి నిక్షయ పోషణ్ పథకం క్రింద ప్రతి నెల 1 వేయి రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఎక్స్రే పరీక్ష ద్వారా 24 గంటలలో వ్యాధి నిర్ధారణ చేయడం జరుగుతుందని, గ్రామంలో వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రజాప్రతినిధులు, మీడియా, స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ వైద్యులు, ప్రముఖులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువజన సంఘాలు, టి.బి. వ్యాధి వచ్చిన కోలుకున్న వారు, నిక్షయ మిత్రల సహాయంతో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. 2 రోజులలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు తెలిసే విధంగా విస్తఅత ప్రచారం నిర్వహించేందుకు కార్యచరణ రూపొందించుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మాతా శిశు సంరక్షణ, టీకాల కార్యక్రమం, హెచ్.ఐ.వి. ఎయిడ్స్, లింగ నిర్ధారణ, ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్య సేవలు, ఆసుపత్రి ప్రసవాలు అంశాలపై ప్రోగ్రామ్ అధికారులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు సుధాకర్ నాయక్, వైద్యదికారి ఎస్. అనిత, డాక్టర్ ఎ.ప్రసాద్, డాక్టర్, కృపాబాయి, డాక్టర్ అనిల్, జిల్లాలోని 150 మంది వైద్యాధికారులు, ఎం.ఎల్.హెచ్.పి.లు, పర్యవేక్షకులు, జిల్లా టి.బి. మేనేజర్ సురేందర్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మనస్థాపంతో ట్రాక్టర్ డ్రైవర్ ఆత్మహత్య

**జననినాదం,ఆసిఫాబాద్13:** ఆసిఫాబాద్ మండలంలోని అడ గ్రామానికి చెందిన బావునే గణేష్ (35) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ శ్యాంరావు తెలిపిన వివరాల ప్రకారం ట్రాక్టర్ డ్రైవరైన గణేష్ వచ్చిన డబ్బులతో తరుచూ మద్యం సేవించి భార్యతో గొడవ పడేవారు. దీంతో రెండు రోజుల క్రితం భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ క్రమంలో సోమవారం రోజంతా మద్యం సేవించి ఇంటికి వచ్చిన గణేష్ మనస్థాపానికి గురై అర్ధరాత్రి ఇంట్లో దులానికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయం స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



# ప్రభుత్వ స్థలాలు... అక్రమార్కుల పాలు

**జననినాదం,ఇచ్చోడ13:** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మార్కెట్ ఆనుకుని ఉన్న ప్రహరీ నుంచి ఎల్టీఆర్ ప్రభుత్వ భూమిలో ట్రాక్టర్ యాజమానులు, జేసీబీ యజమానులు సిండికేట్ గా మారి మొరం తవ్వకాలు చేపడుతున్నారు. వీరికి అండగా ఓ మాజీ గ్రామ పెద్ద వెనకాల వుండి ఈ మొరం తవ్వకాలు నడిపిస్తున్నాడు అనే వాదనలు ఉన్నాయి. చుట్టు పక్కల అమాయక గిరిజన గ్రామం ఆనుకొని ఉన్నది. భవిష్యత్తులో చిన్న పిల్లలు ఆ గుంతల్లో పడే అవకాశం కూడా వుంది. గిరిజన ప్రజలు ప్రాణాలకు ప్రమాదం వాటిల్లాక ముందే ఈ అక్రమార్కుల పై చర్యలు చేపట్టాలని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నారు. రాబోయే వర్షాకాలంలో ఈ గుంతల్లో వర్షపు నీరు చేరి నీరు నిల్వ ఉండి ప్రమాదాలు అయ్యే అవకాశం ఉందంటున్నారు. ఈ విషయం పై రెవెన్యూ, ఇన్స్పెక్టర్ ను మంగళవారం దిశ వివరణ కోరగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆదివాసీ, గిరిజన సంఘాలు ఈ అక్రమార్కుల పై గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారికి ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం.




# నిండు ప్రాణాన్ని బలి కొన్న మటన్ ముక్క

**జననినాదం,బాన్సువాడ13:** నిజామాబాద్ జిల్లాలో మటన్ ముక్క ఒకరి ఊపిరి ఆగి పోవడానికి కారణమైంది. గొంతులో ఇరుక్కుపోవడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన కోటగిరి మండలం లో ఆదివారం చోటు చేసుకుంది. కోటగిరి ఎస్ఐ సునీల్ తెలిపిన వివరాల ప్రకారం నస్రుల్లాబాద్ మండలం బప్పాస్ పల్లి గ్రామానికి చెందిన రుత్వాన్ తారాసింగ్ (48) కోటగిరి మండలం సుద్దులం తండాలో ఓ శుభకార్యానికి హాజరయ్యాడు. అయితే విందులో భాగంగా భోజనం చేస్తుండగా మటన్ ముక్క గొంతులో ఇరుక్కుంది. దీంతో వాంతులు కాగా హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు అప్పటికే రుత్వాన్ తారాసింగ్ మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి ఇద్దరు భార్యలు,ఇద్దరు ఆడపిల్లలు ఒక అబ్బాయి



ఇంటికి పెద్ద దిక్కు చనిపోవడంతో బోరున విలపిస్తున్న కుటుంబ సభ్యులు.

# భార్యపై అత్యాచారయత్నం... భర్త పై బూతు పురాణం

**జననినాదం,రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి 13:** వివాహితపై అత్యాచారయత్నం చేయడమే కాకుండా ఆమె భర్తను బూతులు తిట్టడంతో మనస్థాపంతో ఆ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో చోటుచేసుకుంది. తప్పు చేసిన వ్యక్తే ఎలాంటి పశ్చాత్తాపం లేకుండా బాధిత కుటుంబాన్ని అవమానపరిచేలా పెద్ద మనుషుల సమక్షంలో తిట్టడంతో ఈ ఘోరం జరిగింది. పోలీసులు, మృతుడి భార్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన టేకు ప్రేమ్ కుమార్ అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇంటికి తరచూ వస్తుండేవాడు. ఈ క్రమంలో ఇటీవల మహిళ భర్తలేని సమయంలో ఆ ఇంటికి వెళ్లిన ప్రేమ్ కుమార్ ఆమెపై అత్యాచారయత్నం చేశాడు. దీంతో దంపతులు ఇద్దరు గ్రామ పెద్దలను ఆశ్రయించారు. అత్యాచారయత్నం చేసిన ప్రేమ్ కుమారును పెద్దమనుషుల మధ్య నిలబెట్టారు. విచారించిన గ్రామస్తులు ప్రేమ్ కుమారు ను జరిమానా విధించారు. తప్పును ఒప్పుకోని క్షమాపణలు చెప్పి వెళ్లిపోయాల్సిన ప్రేమ్ కుమార్.. బాధిత మహిళ భర్తను ఇష్టానూసారంగా బూతులు తిట్టాడు. తప్పు చేసిందే కాకుండా గ్రామస్తుల ముందు తిట్టడంతో తీవ్ర మనస్థాపం చెందిన బాధితురాలి భర్త మంగళవారం ఉదయం ఇంట్లో ఉరివేసుకోని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో తన భర్త



మృతికి ప్రేమ్ కుమారే కారణమని, అతడిపై కఠిన చర్యలు తీసుకోని న్యాయం చేయాలని మృతుడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదులో ప్రేమ్ కుమార్ను అరెస్ట్ చేసి, రిమాండ్కు తరలించినట్టు తంగళ్లపల్లి ఎస్సై రామ్మోహన్ తెలిపారు. ఈ కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.

# ప్రశాంతంగా పాలిసెట్ ప్రవేశ పరీక్ష

**జననినాదం,బెల్లంపల్లి 13:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పాలిసెట్-2025 ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పాలిసెట్ ప్రవేశ పరీక్ష ఎలాంటి అసౌకర్యాలు అవరోధాలకు తావు లేకుండా జరిగింది. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాశారు. ప్రత్యేకించి బెల్లంపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో అభ్యర్థుల హాజరు శాతాలు ఉత్తేజకరంగా నమోదయ్యాయి. బెల్లంపల్లిలో 1081 మందికి గాను 1026, మంచిర్యాలలో 2558 మందికి గాను 2397, ఆసిఫాబాద్ లో 1032 మందికి గాను 965, నిర్మల్ లో 2422 మందికి గాను 2305, ఆదిలాబాద్ లో 1102 మందికి గాను 1026 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారు. మంచిర్యాల, కొమురం భీం, ఆదిలాబాద్ జిల్లాల కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. దేవేందర్ రెడ్డి (ప్రిన్సిపాల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, బెల్లంపల్లి) సమర్థవంతంగా పర్యవేక్షించారు. రాష్ట్ర సాంకేతిక విద్యామండలి నుండి స్పెషల్ అబ్జర్వర్ గా తారాసింగ్ పర్యవేక్షించారు. అసిస్టెంట్ కోఆర్డినేటర్



గా బి వెంకటేశ్వర్లు, డీఈవో కార్యాలయం, మంచిర్యాల నుండి పి మహేశ్వర్ రెడ్డి, కలెక్టరేట్ మంచిర్యాల నుంచి డీటీ లక్ష్మీ నారాయణ బెల్లంపల్లి ఎస్ హెచ్ ఓ దేవయ్య, అధికారులు సమన్వయంతో పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించారు. పరీక్షా కేంద్రాల్లో ఎక్కడా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేశారు. కోఆర్డినేటర్ డాక్టర్ దేవేందర్ రెడ్డి ప్రతి ఒక్కరికి ప్రశంసించారు.

# పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత పోషకులదే

**- జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నదీమ్ అహ్మద్**

**జననినాదం,జైనూర్,మే13:** పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత పోషకులదేనని ఆసిఫాబాద్ జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నదీమ్ అహ్మద్ అన్నారు. మంగళవారం జైనూర్ మండల కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో విద్యా ఆవశ్యకతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎండబ్ల్యూఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ విద్యార్థుల కోసం నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్రంలో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసిందని, ఈ పాఠశాలల్లో అన్ని వసతులతో పాటు నాణ్యమైన విద్య బోధన జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ వారి వారి పిల్లలను మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పించి ఉన్నత చదువులు చదివిపించి విద్య వంతులుగాతీర్చిదిద్దాలన్నారు. కాగజ్ నగర్ లో ఉన్న బాలుర మైనారిటీ పాఠశాలలో ఇంటర్ వరకు ప్రవేశాలు అందుబాటులో ఉన్నా యని, బాలికల కోసం ఆసిఫాబాద్, జైనూర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల ఆర్ ఎల్ సి పుష్పలత, అకాడమిక్ కోఆర్డినేటర్ రిజ్వాన్,



పాఠశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వరి,జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అబు తాలిబ్,సన్ రైజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడుషేక్ జమీల్, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శేఖ్ రషీద్,మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ఫిరోజ్ ఖాన్, నాయకులు షేక్ హైదర్, ఖదీర్,ఇక్బాల్, మౌలానా దస్తగిర్, మైనార్టీ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పట్టణ అధ్యక్షులుగా సప్పిడి నరేష్



**జననినాదం,మందమర్రి 13:** భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులుగా సప్పిడి నరేష్ ను నియమిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. గత కొద్ది సంవత్సరాలుగా బీజేపీ దాని అనుబంధ సంఘాల్లో క్రియాశీలకంగా పనిచేస్తు పార్టీ అభివృద్ధికి విశేష కృషిచేశారు. ఆయన సేవలను గుర్తించి పార్టీ పట్టణ అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు అధ్యక్షుడిగా సప్పిడి నరేష్ ను నియమించారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకులు డివి దీక్షితులు, సంజీవరావు, రొడ్డ మోహన్ లు మాట్లాడారు.పహల్గామ్ ఉగ్రదాడిని నిరసిస్తూ భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాక్ ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసి దీటుగా సమాధానం చెప్పిందన్నారు. దేశాన్ని కాపాడే సత్తా బీజేపీకే ఉందని వారు స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచంలో దేశం ఐదవ ఆర్థిక శక్తిగా రూపొందిందన్నారు. దేశ ప్రజలకు రక్షణ బీజేపీ పాలనతోనే సాధ్యమని వారు స్పష్టం చేశారు. పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారానికి బిజెపి ముందుండి పోరాడుతుందని వారు స్పష్టం చేశారు. పట్టణంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఇదే సందర్భంలో గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలుకు ఉద్యమించాలన్నారు.అనంతరం పార్టీ పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో పట్టణ అధ్యక్షునిగా నియమించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్, మాజీ అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లిలకు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీల అధికారం, ఎమ్మెల్యేలు మారినప్పటికీ పట్టణం అభివృద్ధికి నోచుకోలేదని ఆయన విమర్శించారు. పట్టణ అభివృద్ధికి బీజేపీ కృత నిశ్చయంతో ఉందని ఆయన తెలిపారు. పట్టణంలో 2005 లో ఏర్పాటు చేసిన లెదర్ పార్క్ ప్రారంభానికి ఆందోళనలు చేపడతామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి బిజెపి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని పట్టణ ప్రజలు బిజెపితో కలిసి రావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు మల్యాల రాజమల్లు, దార రవి సాగర్, కట్ల తిరుపతి, రంగు శ్రీనివాస్, పోతునూరు రాజేందర్, సత్యంబాబు, కర్రావుల వినయ్ లు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి సమస్య పరిష్కారానికి కృషి

**జననినాదం, సిర్పూర్ (యు) మే 13:** మండలంలోని రాగాపూర్ పంచాయతీలో గల మారుగూడ గ్రామంలో నీటి ఎద్దడి సమస్య పరిష్కారానికి కఅషి చేస్తామని ఎంపీడీవో కఅష్ణారావు కోరారు. ఆ గ్రామంలో ఉన్న బోర్వెల్లో మోటర్ స్ట్రక్ అయిందని, రెండు నెలల క్రితమే కొత్త మోటర్ ఏర్పాటు చేశామని తెలిపారు గ్రామస్తులు కలెక్టర్ను కలిసి నూతన బోర్వెల్ మంజూరు చేయాలని కోరారని దీంతో గ్రామాన్ని సందర్శించి చెడిపోయిన బోర్వెల్ ను పరిశీలించామని పేర్కొన్నారు నూతన బోర్వెల్ మంజూరు కోసం ప్రతిపాదనలు పంపిస్తామని ఎంపీడీవో తెలిపారు. ప్రస్తుత గ్రామంలో మిషన్ భగీరథ ద్వారా నీరు సరఫరా అవుతుందని, ఎంపీడీవో పేర్కొన్నారు.



# ఇద్దరు మృతికి కారణమైన వ్యక్తి రిమాండ్

**జననినాదం,జగిత్యాల13:** సోమవారం సాయంత్రం మద్యం మత్తులో అజాగ్రత్తగా కారు నడిపి హనుమాన్ వాడకు చెందిన పాదం మల్లేష్, అతడి తమ్ముడు కూతురు రెండేళ్ల వితన్వి మరణానించారు. దీనికి కారణమైన నస్పూరి మణిదీప్ అనే వ్యక్తి నురిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల టౌన్ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. ఈ ఘటనలోడ్రైవర్ పై భారతీయ న్యాయ సంహిత 105 సెక్షన్కింద కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈనేరానికి గాను గరిష్టంగా జీవిత ఖైదు శిక్ష పడేఅవకాశం ఉందని ఎవరైనా మద్యం తాగివాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమైతే ఈసెక్షన్ల కింద కేసు నమోదు చేసి జైలుకుపంపిస్తామని హెచ్చరించారు.



# ఆర్మీ స్పోర్ట్స్ ఇన్స్టిట్యూట్ లో సీట్ సాధించిన సహస్రకి సన్మానం





మెట్ పల్లి మే 13: మెట్ పల్లి శ్రీ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యుడు కుమార్తె మేడిచల్మే సహస్ర ఇటీవల పూణేలో నిర్వహించబడిన ఆర్మీ బాలికల స్పోర్ట్స్ కంపెనీ ర్యాలీలో పాల్గొని ప్రతిభ చూపి, ఆర్మీ స్పోర్ట్స్ ఇన్స్టిట్యూట్, ఆర్చరీ (విల్లువిద్య) విభాగంలో సీటు సాధించినందులకు గాను సంఘ అధ్యక్షులు కొండ మురళి, వారి కార్యవర్గము సంఘ భవనంలో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం సంఘ అధ్యక్షుడు కొండ మురళి మాట్లాడుతూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి మన రాష్ట్రం, దేశం తరఫున ప్రతిష్టాత్మకమైన పతకాలు సాధించాలని వారు కోరారు. ఈ ప్రతిభావంతురాలిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను కుటుంబ సభ్యులను సంఘం తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొండ మురళి, కార్యదర్శి ఇంద్రాల ఈశ్వర్, ఎదులాపురం కుమార్, మద్దెనపల్లి స్వామి, గౌరవ అధ్యక్షులు కొడిమ్యాల వెంకటస్వామి, చుతహరి గజేంద్ర, భీష్మాచారి, మ్యాడపు అశోక్, గుగ్గిళ్ళ లక్ష్మణ్, సనుగుల మాణిక్యం, ఏలేశ్వరం రాజన్న, గడిపెల్లి భూమేశ్వర్, చంద్రగిరి రామకృష్ణ, గన్నారపు వంశీ, శంభోజి శ్రీధర్, మేడిచల్మే శంకర్, మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్న మహబూబాబాద్ పోలీసు అధికారులు

మహబూబాబాద్, ప్రతినిధి (మే 13 :మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల మహబూబాబాద్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, కురవి గేట్ ప్రాంతాలలో ఇటీవల ఎండు గంజాయి రైళ్ళ ద్వారా సరఫరా చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు విస్తృత సోదాలు మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్, వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ మరియు డిటిఎఫ్ మహబూబాబాద్ సంయుక్తంగా సోదాలు నిర్వహించడం గా మహబూబాబాద్ లోని కురవి గేట్ రైల్వే ట్రాక్ సమీపం లోని చెట్ల పొదల మాటున 2 తెల్లటి ప్లాస్టిక్ సంచులలో 60 కిలోల ఎండు గంజాయి గుర్తించి సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సోదాలలో ఎక్సైజ్ సిఐ లు చిరంజీవి, నాగేశ్వర్ రావు, నీరజ, ఎస్ఐలు చంద్రశేఖర్,



అశోక్ , కిరీటి, హెడ్ కానిస్టేబుల్ లు శ్రీనివాస్, మధు కానిస్టేబుల్ లు రాజు, శ్రీను, శేఖర్, ఇబ్రహీం, భవాని, నర్సింహా రావు, రవి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు రోడ్ల కూడలిలో హై మాస్క్ లైటింగ్ లేక ప్రజలకు ఇక్కట్లు..

జమ్మికుంటమే 13: జమ్మికుంట పట్టణంలోని 15 వ వార్డులో ఉన్నటువంటి నాలుగు రోడ్ల కూడలి వద్ద లైట్లు లేక చీకటిగా ఉండి పెద్ద సమస్యగా మారింది. రోడ్డుకీ ఇరువైపులా లైటింగ్స్ ఉన్నప్పటికీ ఏదైతే నాలుగు దారులను కలిపే చౌరస్తా %ాజ% కాలనీ మరియు కాలనీలో పెద్ద హై మాస్ట్ లైటింగ్ లేక వార్డు ప్రజలు రాత్రి వేళల్లో ఇబ్బందులు పడుతున్నారు రాత్రి సమయంలో వ్యవసాయ పనులు చేసుకుని వచ్చే గ్రామస్తులకు, వల్బపూర్ నుండి కేశవపురం మీదగా జమ్మికుంటకీ వచ్చే వాహనదారులకు మరియు కళాశాలల నుండి వచ్చే విద్యార్థులకు పెద్ద సమస్యగా ఏర్పడింది. కావున ఈ యొక్క హై మాస్ట్ లైటింగ్ సమస్య గురించి 15వ వార్డ్ కేశవపురం ప్రజల తరఫున జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చి హై మాస్ట్ లైట్ సమస్యలను పరిష్కరించాలని లి15వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతకాల ప్రవీణ్ కోరారు. ఇంగుకు




మున్సిపల్ కమిషనర్ స్పందించి వీలైనంత త్వరగా లైటు సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో సజ్జు, సురేష్, రమేష్, నవీన్, రాజకుమార్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు...

# తక్షణం పార్లమెంట్



ఏప్రిల్ 22న పహల్గాంలో అమాయకులైన టూరిస్టులపై ఉగ్రదాడి, తదనంతరం మే 7న భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్తో భారత పాకిస్థాన్ల మధ్య ఉద్రిక్తత తీవ్రమై యుద్ధ వాతావరణం ఏర్పడిన నేపథ్యంలో శనివారంనాడు ఇరు దేశాల డిజిఎంఓలు కాల్పుల విరమ ణ ప్రకటన చేయడం సానుకూల పరిణామం. అయితే, ఆ ప్రకటన సిరా ఆరకమునుపే సరిహద్దు ప్రాంతాల్లో పాక్ కాల్పులకు పాల్పడడం, భారత దళాలు వాటిని తిప్పికొట్టడం వంటి చర్యలతో ఉద్రిక్తత కొనసాగుతూనే వుందని స్పష్టమవుతోంది. సోమవారంనాడు ఇరు దేశాల డిజిఎంఓల మధ్య చర్చలు జరిగినా అవి చాలా ప్రాథమికమైన వే. ఇవి మరింత ముందుకుపోయి సరిహద్దులో సంపూర్ణ శాంతియుత పరిస్థితులు ఏర్పడాలన్నది ప్రజల ఆకాంక్ష. అయితే, అటు పాకిస్థాన్లో ముస్లిం ఛాందస శక్తులు చెప్పినట్టు ఆడే ప్రభుత్వం, ఇటు భారత్లో హిందుత్వ శక్తుల నేతృత్వంలోని సర్కారు వున్న నేపథ్యంలో ఆ ఆకాంక్ష ఎంతవరకు నెరవేరుతుందో మరి! ఏది ఏమైనప్పటికీ అది ఏ రూపంలో వున్నా ఉగ్రవాదాన్ని తుదముట్టించాల్సిందే!ఇరు దేశాలమధ్య కాల్పుల విరమణ ప్రకటన రావడానికి ముందే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఈ విషయాన్ని వెల్లడించడంతో కీలకమైన ద్వైపాక్షిక వివాదంలో అగ్ర రాజ్యం పెత్తనం బట్టబయలైంది. 'మధ్యవర్తిత్వం చేశాం. ఒక రాత్రంతా సుదీర్ఘ చర్చలు జరిపాం' అంటూ ట్రంప్ చేసిన ప్రకటనపై విమర్శలు వెల్లువెత్తుతుండగానే ఆదివారం మరో వివాదాస్పద పోస్టు చేశారు. తాజా పోస్టులో ఆయన కాశ్మీర్ సమస్య పరిష్కారం కోసం కృషిచేస్తానని పేర్కొనడం మరింత వివాదాస్పదంగా మారింది. ద్వైపాక్షిక అంశంలో అమెరికా జోక్యం అంతటా చర్చనీయాంశంగా మారింది. ఇంటా బయటా ఈ విషయమై విమర్శలు వెల్లువెత్తడంతో భారత ప్రభుత్వం నష్ట నివారణ చర్యలకు పూనుకున్నట్లు కనిపిస్తోంది. ఆదివారంనాడు సైనిక దళాల ప్రధానాధికారి (సిఐఎఎస్) సమీక్షించి, పాకిస్తాన్ ఒప్పంద ఉల్లంఘనలకు పాల్పడిన పక్షంలో తగిన చర్యలు తీసుకునేందుకు సైనిక కమాండర్లకు పూర్తి అధికారాలు అప్పగించారన్న ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో జరిగిన అత్యున్నతస్థాయి సమావేశంలో ప్రధాని మోడీ ఆపరేషన్ సిందూర్తో పాటు పిఓకే అంశాన్ని కూడా ప్రస్తావిస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారని ప్రభుత్వ వర్గాలు మీడియాకు తెలిపాయి. ఆ వర్గాలు చెప్పిన సమాచారం ప్రకారం 'అటు నుండి తుపాకి గుళ్లు వస్తే.. ఇటు నుండి మిసైల్స్ ప్రయోగించాలి అని మోడీ చెప్పారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ అంశంపై మధ్యవర్తులు అవసరం లేదు' అని అన్నారనీ, ఆక్రమిత కాశ్మీర్ను భారత్కు అప్పగించడం మినహా పాకిస్తాన్కు మరో మార్గం లేదనీ ప్రధాని ఈ సమావేశంలో అన్నారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. 'ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగిసి పోలేదు. పాక్దాడికి దిగితే, భారత్ఎదురు దాడిచేస్తుంది.' అని ఆయన అన్నారని మీడియాకు వెల్లడించారు. సోమవారం రాత్రి జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలోనూ గంభీర వచనాలే! ఇన్ని మాటలు చెప్పిన ప్రధాని లేదా భారత విదేశాంగ శాఖ అమెరికా జోక్యం గురించి స్పష్టం చేయకపోవడం వాస్తవాలను దాచిపెట్టడం, తద్వారా ప్రజలను వంచించడమే అవుతుంది. ఇప్పటికైనా భారత ప్రభుత్వం ఈ విషయంలో జరిగిందేమిటో ముఖ్యంగా అమెరికా పాత్ర ఏమిటో నిజాలు వెల్లడించాలి. భారత్ పాక్ మధ్య ద్వైపాక్షిక అంశాలను ఇరు దేశాలే పరిష్కరించుకుంటాం తప్ప మూడోవారి జోక్యాన్ని అనుమతించబోమని ఎన్నో దశాబ్దాలుగా అనుసరిస్తున్న విధానానికి కట్టుబడి వ్యవహరిస్తామని దేశ ప్రజలకు హామీనివ్వడం అవసరం. ఈనాడున్న విపత్కర పరిస్తితులపై దేశ ప్రజలందరికీ ఉమ్మడి అభిప్రాయం ఏర్పడడం అవసరం. అందుకు ప్రజాస్వామ్యంలో అత్యు న్నత వేదిక పార్లమెంటు కనుక కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంటు అత్యవసర సమావేశం నిర్వహించాలి. అన్ని విషయాలూ సమగ్రంగా చర్చించాలి. జమ్ము కాశ్మీర్తో సహా దేశ ప్రజలంతా ఉగ్రవాదాన్ని ఏకోన్ముఖంగా వ్యతిరేకించిన నేపథ్యంలో ఆ ఐక్యతను మరింత పెంపొందించే విధంగా ప్రభుత్వం వ్యవహరించాలి తప్ప స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం చూడరాదన్నది ప్రజల ఆకాంక్ష.

# ట్రంప్ నమ్మదగిన అధినేత కాదు !



ప్రపంచంలో ఇప్పటకే రెండు యుద్దాలు కొనసాగుతున్నాయి. వాటిని నివారించే ప్రయత్నంలో టకరంప్ విఫలం అయ్యారు. ఎన్నికల ప్రచారంలోయుద్ధ నివరాణకు కృషి చేస్తానని ట్రంప్ చేసిన హామీ విఫలం అయ్యింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్దాన్ని ట్రంప్ అపలేక పోయారు. సరికదా ఉక్రెయిన్‌కు అమెరికా ఆయుధాలను సరఫరా చేసింది. అలాగే పాలస్తీనాపై ఇజ్రాయిల్ విరుచుకు పడుతోంది. అక్కడా ఇజ్రాయిల్‌కు అమెరికా ప్రత్యక్ష మద్దతు కొనసాగుతోంది. ఇజ్రాయల్ కూడా హమాస్ ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా యుద్ధంచే స్తోంది. ఈ యుద్దాన్ని కూడా ఆపేందుకు ట్రంప్ ప్రయత్నించలేదు. భారత్ -పాక మధ్య అసలు యుద్ధమే మొదలు కాలేదు. కేవలం కాల్పులు మాత్రమే సాగుతున్నాయి. భారత్‌పై ఉగ్రదాడి నేపథ్యంలో ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. వందమంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. అందులో భారత్ కోరుతు న్న ఉగ్రవాదులు కూడా ఉన్నారు. కానీ ఎక్కడా జనావాసలు లక్ష్యంగా దాడులకు దిగలేదు. కానీ దీనికి ప్రతిగా పాకిస్థాన్ జనావాసాలు లక్ష్యంగా దాడులకు తెగబడింది. ఈ క్రమంలో భారత్ పాక్ ఎయిర్ బేస్‌లు మొదలు అనేక చోట్ల దాడులు చేయడంతో పాటు, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టింది. కేవలం ప్రతిదాడులకు మాత్రమే భారత్ దిగింది. ఇక్కడ యుద్ధం అన్నదే లేదు. మరి డోనాల్డ్ ట్రంప్ ఇరు దేశాల్లో జోక్యం చేసుకుని యుద్ధ నివారణకు చర్యలు తీసుకున్నానని ఎలా చెబుతారు. పాక్ ఉగ్రవాదంలో అమెరికా కూడా నష్టపోయింది. ఈ తరుణంలో పాక్‌కు ఐఎంఎఫ్ రుణం ఇప్పించాల్సిన అవసరం ఏముందు. ట్రంప్‌కు ఎందుకు ఇక్కడ జోక్యం చేసుకోవాలని అనిపించిందన్నది ముందుముందు తేలనుంది. ఇకపోతే కాశ్మీర్ గురించి, భారత్ గురించి మాట్లాడే సమయంలో చరిత్ర కూడా తెలియకుండా ట్రంప్ అతితెలివితో వ్యవహరించారు. కాశ్మీర్ సమస్యల వెయ్యేళ్ల నుంచి ఉందని అంటూ తన డొల్లతనాన్ని బయటపెట్టుకున్నారు. నిజానికి కాశ్మీర్ సమస్య పరిష్కరించాలని భారత్ ఏనాడూ ఎవ్వరినీ కోరలేదు. భారత్- పాకిస్తాన్‌తో తమ వాణిజ్యాన్ని మరింత పెంచుకుంటామని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ చెప్పడంలోనే ఈ తతంగం ఉందని అర్థం చేసుకోవచ్చు. తమ జోక్యంతోనే ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ సాధించామంటూ గొప్పలు చెప్పుకున్న ట్రంప్..అమెరికా అసలు లక్ష్యమేంటో ఆదివారం మరో ప్రకటన ద్వారా వెల్లడించారు. వెయ్యేళ్ల కాశ్మీర్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం తాము మధ్యవర్తిత్వం వహిస్తామని చెప్పారు. ఓ దేశ అధ్యక్షుడు మరో దేశ సమస్య గురించి తెలియక పోవడం దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. అదే సమయంలో భారత్, పాక్ దేశాలతో వాణిజ్య అవకాశాలను గణనీయం గా పెంచుకుంటామని అసలు విషయాన్ని నిస్సిగ్గుగా అదే ప్రకటనలో వెల్లడించారు. కేవలం తన వాణిజ్య అవసరాల కోసం పాక్, భారత్‌లను వాడుకుంటానని చెప్పినందున మనం ట్రంప్ వ్యవహారశైలి పైనా అప్రమత్తంగా ఉండాల్సిందే. మధ్యవర్తిత్వం పేరిట జోక్యాన్ని పెంచుకొని అనేక దేశాల మధ్య ఆరని చిచ్చులా ఘర్షణలు రాజేసిన అమెరికా ఇప్పుడు భారత్, పాక్ విషయంలోనూ అదే ప్రయత్నం చేస్తోందని గుర్తించాలి. ట్రంప్ తాజా పోస్టుపై భారత్ ప్రభుత్వం, అమెరికా విదేశాంగ శాఖ కూడా స్పందించలేదు. అయితే 'వెయ్యి సంవత్సరాల' భారత్-పాకిస్తాన్ వివాదం గురించి ట్రంప్ తప్పుగా ప్రస్తావించడం ఇదే మొదటిసారి కాదు. 2019లో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం వహించ డానికి సహయం చేయమని ప్రధాని మోడీ అభ్యర్థించారని ట్రంప్ తెలిపారు. అయితే అప్పట్లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో దీన్ని ఖండించింది. ఇలాంటి వ్యక్తి అమెరికాకు మరోమారు అధ్యక్షుడు అయ్యాక ఇటీవల అనేక గందరగోళ చర్యలు తీసుకున్నారు. దీంతో అమెరికాలో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రద ర్శనలు చేశారు. ట్రంప్ తీరును దుయ్యబట్టారు. ఈ క్రమంలో మనం మన జాగ్రత్తల్లో ఉండాల్సిందే. ట్రంప్ చెప్పాడని పాక్‌ను నమ్మితే ప్రమాదమని గుర్తించాల. పహల్గాంలో భారత మహిళల సిందూరాన్ని నేలరాల్చిన పాక్ ముష్కరుల స్థావరాలపై భారత సైనిక, వైమానిక, రక్షణ దళాలు క్షిపణులతో అగ్నివర్షం కురిపించాయి. ఉగ్రవాదంపై ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరిట జరిపిన మహోగ్ర దాడిలో పాకిస్థాన్‌గడ్డపై ఇష్టారాజ్యంగా నడుపుతున్న ఉగ్రవాద శిక్షణా స్థావరాలు సమూలంగా ధ్వసం అయ్యాయి. లక్ష్యాలను ఛేదించడంలో, శత్రు స్థావరాలను నేలమట్టం చేయడంలో మన సైనిక దళాల పాటవానికి 'సిందూర్' నిలువుటద్దంగా నిలిచింది. ఒకేసారి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై గురిపెట్టి గట్టిగా చావుదెబ్బ కొట్టడంతో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఇలా గత నాలుగైదు రోజులుగా మన దళాలు చేసిన దాడులతో పాక్ దిమ్మతిరిగి పోయింది. మన సత్తా ఏమిటో తెలిసింది. అలాగే చైనా, అమెరికా ఆయుధాలు ఎలా పేలిపోయాయో చూశాం. ఎఫ్-16లను కూడా మన వాయుసేన కుప్పకూల్చింది.భారత రక్షణ దళాలు మొత్తంతొమ్మిది లక్ష్యాలను ఎంచుకోగా అందులో ఐదు పాక్ భూభాగంలో, మిగిలిన నాలుగు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్నాయి. ఉగ్రదాడులకు పథకాలు వేసే, ఆదాడులను నిర్దేశించేప్రదేశాలే లక్ష్యం గా క్షిపణుల వర్షం కురిపించినట్టు రక్షణశాఖ వెల్లడించడం విశేషం. అక్కడి ప్రజలకు, ఆస్తులకు నష్టం జరగకుండా మన సైన్యం మానవ త్వాన్ని చాటిచెప్పింది. మన లక్ష్యం ఉగ్రవాద మూకల రహస్య స్థావరా లను ధ్వంసం చేయడం మాత్రమే అని ప్రపంచానికి చాటాం. అందుకే భారత వైమానిక దళం ప్రధానంగా లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ సంస్థల స్థావరాలను లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించింది. తమ వాళ్ల 14 మంది భారత్ దాడుల్లో మరణించినట్టు- జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజర్ ప్రకటించడం గమనార్హం. తన భూ భాగాన్ని భారత వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలకు సురక్షిత స్థావరంగా మార్చిన పాక్ భారత్‌పై దాడిచేయబోయి దెబ్బతిన్నది. దీంతో దిక్కుతోచక అమెరికా కాళ్లు పట్టుకుంది. ఇదే అదనుగా ట్రంప్ వేలు పెట్టాడు. ట్రంపం తీరు స్వదేశంలోనే వివాదాస్పందగా ఉంది. ఈ క్రమంలో అతడి సూచనలు పాటించాల్సిన అసవరం లేదు. పాక్‌ను అంతకన్నా నమ్మాల్సిన అవసరం కూడా లేదు.

## వర్షాకాలం సీజన్ వరకు మార్కెట్లోనే కూరగాయలు అమ్మాలి: ఎమ్మెల్యే దొంతి



నర్సంపేట మే 13 లక్షల రూపాయలు వెచ్చించి నిర్మాణం చేపట్టిన కూరగాయల మార్కెట్ నిరుపయోగంగా ఉండడం ఏంటని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఎమ్మెల్యే దొంతి మాదవ రెడ్డి ప్రశ్నించారు.మంగళవారం నర్సంపేట పట్టణంలో గత ఐదు సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టి నిరుపయోగంగా ఉన్నటువంటి కూరగాయల మార్కెట్ ను ఎమ్మెల్యే తో పాటు సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు సందర్శించి పరిశీలించారు. అనంత రం ఎమ్మెల్యే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రోడ్లపై కూరగా యలు అమ్మడం వల్ల ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. వచ్చే వర్షాకాలం సీజన్ వరకు మార్కెట్లో మరమ్మత్తులు చేపట్టి కూరగాయలు మార్కెట్ యార్డులోనేఅమ్మాలనిసూచించారు.ఈ కార్యక్ర మంలో ఏఈ,డిఈ, కాంగ్రెస్‌పార్టీముఖ్యనాయకులు

## జాతీయ మహాసభలను జయప్రదం చేయండి.



సూర్యాపేట జిల్లా: సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని ఏఐవైఎఫ్ సంఘ%శీ% ఆధ్వర్యంలో జాతీయ మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈనెల 15 ,16, 17 ,18 వ తేదీల్లో జరిగే 17వ మహాసభలను జయప్రదం చేయాలని అధ్యక్షులు చిలకా రాజు ,శ్రీను సూర్యాపేట జిల్లా నాయకులు అనంతలరాము ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఏఐవైఎఫ్ సభ్యులు ,నాయకులు తిరుపతిలో జరిగే మహాసభలలో పాల్గొని జయప్రదం చేయాలని కోరినారు.

## ఈ మారణకాండకు ప్రతీకారమేది?

### ఈ ప్రాణ త్యాగాల ఫలితమెక్కడ? దాడులు ఆగిందెప్పుడు?




ఢిల్లీ,:ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. భార్యల కండ్లముందే భర్తలను హతమార్చారు. బిడ్డల కండ్లముందే తండ్రులు ప్రాణాలు విడిచారు. ముష్కరుల కర్కషత్వం చూసి దేశం మొత్తం నివ్వెరపోయింది. ఆడబిడ్డల నుదుటి సిందూరాన్ని తుడిచేసిన ఉగ్రవాదులను శిక్షించి న్యాయం చేస్తామని మోదీ ప్రభుత్వం చెప్పింది. 'ఆపరేషన్ సిందూర్'ను ప్రారంభించి, అర్ధాంతరంగా ఆపేసింది. కనీసం ఆ నలుగురు ఉగ్రవాదులను కూడా మట్టుబెట్టలేదు. మరి ఆ ఆడబిడ్డల కన్నీళ్లకు ప్రతీకారం తీర్చుకున్నదెక్కడ? ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా ఐదుగురు జవాన్లు వీరమరణం పొందినట్టు సైన్యం అధికారికంగా ప్రకటించింది. పాక్ సైన్యం జరిపిన దాడుల్లో అమాయక పౌరులు కూడా ప్రాణాలు కోల్పోయారు. పాక్ కాళ్ల బేరానికి వచ్చిందని, కాల్పుల విరమణకు



ప్రతిపాదించిందని గొప్పలు చెప్పుకున్నా.. జవాన్ల మరణాలు ఆగలేదు. పాకిస్థాన్ జరిపిన దాడుల్లో మరో ఇద్దరు జవాన్లు మరణించినట్టు సోమవారం వార్తలు వచ్చాయి. మరి దేశ రక్షణలో భాగంగా, ప్రజల ప్రాణాలు కాపాడేందుకు వీరోచితంగా పోరాడి అసువులుబాసిన జవాన్ల త్యాగాలకు మోదీ ప్రభుత్వం ఇచ్చిన ఫలితం ఎక్కడ? ప్రధాని మోదీ ప్రసంగించి గంట కూడా గడవక ముందే పంజాబ్‌లోని జలంధర్‌లో పాక్ డ్రోన్ ప్రత్యక్షమైంది. దాన్ని కూల్చివేసినట్టు జలంధర్ డిప్యూటీ కమిషనర్ ప్రకటించారు. అమృత్‌సర్‌లో బ్లాక్ అవుట్ ప్రకటించడంతో అక్కడ దిగాల్సిన ఇండిగో (6,2045) విమానాన్ని అత్యవసరంగా తిరిగి ఢిల్లీకే మళ్లించారు. మరోవైపు జమ్ము కశ్మీర్‌లోని సాంబా సెక్టార్‌లో కూడా పాక్ ఆర్మీ డ్రోన్లు ఎగిరాయి. ఇండియాటుడే టీవీ వీటిని లైవ్‌లో చూపించింది. డ్రోన్ల భయానికి జమ్ము రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో లైట్లను ఆపేశారు. శ్రీనగర్ ఎయిర్‌పోర్టులో బ్లాక్ అవుట్ ప్రకటించారు. మంగళవారం జమ్ము, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌కు వెళ్లాల్సిన విమానాలను రద్దు చేస్తున్నట్టు ఇండిగో ఎయిర్‌లైన్స్ ప్రకటించింది.

## రెచ్చిపోతున్న సైబర్ నేరగాళ్లు..

### తెలంగాణే టార్గెట్‌గా నేరాలు



హైదరాబాద్,:తెలంగాణలోనే సైబర్ నేరాలు అధికంగా నమోదవుతున్నాయి. దక్షిణాది రాష్ట్రాలలో పోలిస్తే రాష్ట్రంలోనే అధికంగా సైబర్ క్రైమ్ కేసులు నమోదువుతున్నట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో నివేదికల్లో తెలుస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన హైదరాబాద్ నగరంలో ఉంటున్న వారి సైబర్ దాడులు జరుగుతున్నాయి. తెలంగాణతో పోలీస్తే ఆంధ్రప్రదేశ్ లో చాలా తక్కువ సంఖ్యలో కేసులు నమోదవుతున్నట్లు నివేదికల ద్వారా వెల్లడైంది. దేశవ్యాప్తంగా నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదికల ప్రకారం సైబర్ నేరాలలో తెలంగాణ 20.6 శాతంగా కాగా, ఏపీలో 3.6 శాతంగా ఉంది. సైబర్ క్రైమ్ నేరాల ద్వారా 2024లో దేశ వ్యాప్తంగా రూ. 22,812 కోట్లు నష్టపోయినట్లు సైబర్ క్రైమ్ విభాగం తెలిపింది. గతేడాది తెలంగాణలో 1,20,869 మంది పౌరులు సైబర్ క్రైమ్‌ల బారినపడ్డారని సైబర్ క్రైమ్ నివేదికలు తేటతెల్లం చేస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా సైబర్ క్రైమ్ 2025 ఫిబ్రవరి వరకు రూ.1926 కోట్లు సైబర్ నేరగాళు కొల్లగొట్టారు. సైబర్ క్రైమ్ రిఫండ్ లోమాత్రం తెలంగాణ సైబర్ సెక్యూరిటి బ్యూరో (టీజీసీఎస్బీ) దేశ వ్యాప్తంగా ముందజలో ఉంది. దాదాపై రూ. 200 కోట్ల పైచిలుకు మొత్తం బాధితులకు రిఫండ్ చేసినట్లు టీజీసీఎస్బీ అధికారులు తెలిపారు. ఇటీవల జరుగుతున్న సైబర్ నేరాలలో అత్యధిక వైద్యరంగంలో ఉన్న వారు కావడం గమనార్హం. రూ.వేలు, రూ.లక్షలు కాదు ఏకంగా రూ.కోట్లు పోగొట్టుకుంటున్నారు. సైబర్ నేరగాళ్లు వైద్యులను ఎంచుకోవడంలో స్థానికంగా ఉన్న వారి పాత్ర ఉంటుందని సైబర్ క్రైమ్ అధికారులు అనుమానిస్తున్నారు. డాక్టర్ల లావాదేవిలు గురించి క్షుణ్ణంగా తెలిసిన వారు వారి అత్యాశను, భయాలను సైబర్ నేరగాళ్లకు చేరవేసి వారిని దోచుకున్నట్లుగా అర్థమవుతుంది. డాక్టర్ల వద్ద కాజేసిన మొత్తంకూడా ఆన్లైన్ లావాదేవిల ద్వారా జరగడం గమనార్హం. ఇప్పటి వరకు టీజీసీఎస్బీ నమోదైనకేసులలో అధిక మొత్తంలో పోగుట్టుకున్నది డాక్టర్లేనని వెల్లడించారు. డాక్టర్లకు సంబంధించి నమోదైన ఒక్కో కోసులో కోటి రూపాయలకు పైన పోగుట్టుకున్నట్లు తెలుస్తున్నది.ట్రేడింగ్ లో ఇన్వెస్ట్ చేస్తే లాభాలు వస్తాయని నమ్మించి హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీకి చెందిన ఓ డాక్టర్ నుంచి రూ.11. 11 కోట్లు 34 విడతలలో కొట్టేశారు. ట్రేడింగ్ ఇన్వెస్ట్ చేయడం అధిక లాభాలు వస్తాయని తెలుపడంతో డాక్టర్ ఇన్వెస్ట్ చేశాడు. 34 విడతలుగా ట్రెడింగ్ లో ఇన్వెస్టు చేస్తూ వచ్చాడు. దాదాపు నాలుగు నెలల పాటు ఇన్వెస్ట్మెంట్ సాగింది. మీరు ఇన్వెస్ట్ చూసిన షేర్స్ రూ.800కోట్లు లాభం వచ్చినట్లు చూపించారు. డిసెంబర్ నెలలో విత్ డ్రా చేసుకునేందుకు డాక్టర్ ప్రయత్నించగా మరికొంత మొత్తం చెల్లించాలని తెలుపడంతో మోసపోయనని గ్రహించాడు. టీజీసీఎస్బీకి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.హైదరాబాద్ కు చెందిన ఓ డెంటిస్టుకు షేర్ల ట్రేడింగ్ లో తాము నిపుణులమని పెట్టుబడిదారులకు మెలకువలు నేర్పించి భారీగా లాభాలొచ్చేలా సలహాలిస్తామని చెప్పారు. వచ్చే లాభాల్లో 15-30శాతం వాటా తీసుకుంటామని తెలిపారు. ట్రేడింగ్ ప్లాట్ ఫామ్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల మాటలను నమ్మి రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక డెంటిస్ట్ నెల రోజుల్లోపు 15 విడతల్లో రూ.1.25 కోట్లను ఆరు బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేశారు. కొద్ది రోజులలో సైబర్ నేరగాళ్లు మాట్లాడిన ఫోన్ నంబర్లు కూడా పనిచేయడం మానేశాయి. దీంతో మోసపోయానని గ్రహించి టీజీసీఎస్బీకి ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ నగరానికి చెందిన ఓ డాక్టర్ కు డిజిటల్ అరెస్ట్ పేరుతో సైబర్ నేరగాళ్లు రూ.1.20 కోట్లు కొల్లగొట్టారు. మే 9 తేదిన డాక్టర్ కు సైబర్ నేరగాళ్లు కాల్ చేశారు. మీ పేరుతో విదేశాలకు వెళ్తున్న పార్సిల్‌లో 14 పోలీస్ యూనీఫామ్స్, 14 ఐడీకార్డులు, బ్యాంకు డెబిట్ కార్డులు, మత్తు ఇంజెక్షన్లు ఉన్నాయని, క్రైమ్ బ్రాంచి పోలీసులు సీజ్ చేశారని సైబర్ నేరగాళ్లు ఇండియన్ పోస్టాఫీస్ ముంబై నుంచి మాట్లాడుతున్నట్లు నమ్మించారు. పోలీస్ డ్రెస్‌లో ఉన్న వ్యక్తులు విడతల వారీగా వీడియోకాల్‌లో మాట్లాడి మీపై డ్రగ్స్ అక్రమ రవాణా, మనీల్యాండరింగ్ కేసులు నమోదయ్యాయని, అరెస్టు చేసి జైలుకు పంపాల్సి ఉంటుందని హెచ్చరించారు. కేసు విచారణలో భాగంగా మీ ఖాతాలు ఆడిట్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. బ్యాంక్ ఖాతాలకు బదిలీ చేయాలని సూచించగా డాక్టర్ విడతల వారిగా సూచించిన బ్యాంకు ఖాతాలకు రూ.1.23 కోట్లు బదిలీ చేశారు. డబ్బు తిరిగి రాకపోవడం, ఎవరూ స్పందించకపోవడంతో సైబర్ మోసమని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## బలం...బలగం... రంగనాథే...

హైదరాబాద్, మే 13: హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీకి బలం, బలగాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెచ్చి పెట్టారు. హైడ్రాకు ఇప్పటికే చట్టబద్ధత కల్పించిన రేవంత్ రెడ్డి దానికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించారు. ప్రత్యేక పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేయడమే కాకుండా సిబ్బందితో పాటు అన్ని రకాల వాహనాలను సమకూర్చారు. దీన్ని బట్టి హైడ్రాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంత ప్రయారిటీ ఇస్తున్నారన్నది అర్థం చేసుకోవచ్చు. హైడ్రా కూల్చివేస్తుందని గగ్గోలు పెడుతున్న వారంతా ఆక్రమించుకున్న వారే. నాలాలు, చెరువులను ఆక్రమించుకుని నిర్మాణాలు చేపట్టడంతో హైదరాబాద్ నగరానికి మంచి భవిష్యత్ ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రాకు శ్రీకారం చుట్టారు.ఇందులో ధనికులు, పేదలు అన్నది తేడా లేకుండా హైడ్రాకూల్చివేతలను ప్రారంభించింది. ప్రారంభంలో హైడ్రా మీద, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద ఎన్నో విమర్శలు వచ్చాయి. విపక్షాలు మాత్రమే కాదు. స్వపక్షం నుంచి కూడా హైడ్రా ఏర్పాటు తో పాలకవర్గం ఘాటైన విమర్శలు ఎదుర్కొంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలే హైడ్రాను వ్యతిరేకించారు. ఇక ఎటూ ప్రతిపక్షాలు కూడా సహజంగా హైడ్రా కేవలం పేదల ఇళ్లను కూల్చివేయడానికే ఏర్పాటు చేసిందంటూ విమర్శలకు దిగింది. అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ఎలాంటి సందేహాలకు తావివ్వకుండా దానికి అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇటీవల హైడ్రా పోలీస్ స్టేషన్ ను స్వయంగా ప్రారంభించి తనపై వచ్చే విమర్శలకు ఆయన చెక్ పెట్టే ప్రయత్నం చేశారు. హైడ్రాకు తాను అండగా ఉన్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరికీ గట్టిగా సిగ్నల్స్ పంపగలిగారు.హైదరాబాద్ మరో బెంగళూరు, చెన్నై, ముంబయి నగరాలతో పోటీ పడకుండా ఉండాలంటే.. మనం కొన్ని కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. నిజమే బెంగళూరు, చెన్నై, ముంబయి వంటి నగరాలు చిన్నపాటి వర్షం కురిస్తే చాలు మునిగిపోయే పరిస్థితులు ఉన్నాయి. ఇకవేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడుతుంది. అలాగే హైదరాబాద్ లో 960 చెరువులు ఉండగా, ఇందులో 461 చెరువుల్లో ఆక్రమణలు చోటు చేసుకోవడంతో ముందు వాటిని తొలగించే ప్రయత్నం హైడ్రా చేస్తుంది. మరొక వైపు ఆక్రమించిన ప్రభుత్వ భూములను తిరిగి సర్కార్ పరం చేయగలిగింది. దీనివల్ల ప్రభుత్వానికి లాభం చేకూర్చడమే కాకుండా హైదరాబాద్ నగర భవిష్యత్ కు కూడా హైడ్రా ఉపయోగపడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక హైడ్రా జూలు విదిలిస్తుందని, వరసగా ఆక్రమణలను తొలగించే ప్రక్రియను వేగవంతం చేస్తుందని అధికారిక వర్గాలు చెబుతున్నాయి.

## గుంటూరు నగరంలో కార్డెన్ సెర్చ్

గుంటూరు: గుంటూరు ఈస్ట్ సబ్ డివిజన్ కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోనీ రామిరెడ్డి తోటలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగింది. ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలు సీజ్ చేశారు. 66 ద్విచక్ర వాహనాలు మరియు 3 ఆటోలను స్వాధీన పరుచుకున్నారు. అనుమానిత వ్యక్తులు వద్ద నుంచి వేలిముద్రలు సేకరించారు. వారిలో నలుగురు రౌడీ షీటర్లు, ఇతర ప్రాంతం నుంచి వచ్చిన ఒక పాత నేరస్తుడు ఉన్నట్లుగా గుర్తించారు. నగరం, జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యక్రమాలను కట్టడి చేయడానికి నిరంతరం సెర్చ్ ఆపరేషన్ కార్యక్రమాలు కొనసాగిస్తామని పోలీసులు వెల్లడించారు.



## గ్రామీణ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో

# ఇంజనీరింగ్ విద్య

రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వ విద్యాలయం (ఆర్జేయూకేటీ) పరిధిలోని నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం, ఇడుపులపాయ ట్రిపుల్ ఐటిల్లో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఇంజనీరింగ్ విద్య అందుతోంది. ఆరేళ్ల సమీకృత బీటెక్ కోర్సులో 2025-26 విద్యా సంవత్సరానికిగాను ప్రవేశాలకు నోటిఫికేషన్ ఇచ్చాం. ఏప్రిల్ 27 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. మేనెల 20వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా అభ్యర్థులను కోరాం. ఇప్పటికే దరఖాస్తులు చాలా వరకూ వచ్చాయి. వర్సిటీ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవటానికి గడువు ఇంకా ఉంది. కాబట్టి రాబోయే రోజుల్లో ఇంకా దరఖాస్తులు వస్తాయని భావిస్తున్నాం. ఈ సారి రెండు నెలలకు ముందు గానే దరఖాస్తుల పక్రియను ప్రారంభించాం. ఎంపికైన అభ్యర్థుల జాబితాను జూన్ 5న విడుదల చేస్తాం. 11 నుంచి ధ్రువపత్రాల పరిశీలన, కౌన్సెలింగ్ నిర్వహిస్తాం. జూన్ 30 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి. పీహెచ్‌సీ, క్యాప్, ఎన్‌సిసి, స్పోర్ట్స్, స్కౌట్స్ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన నూజివీడు ట్రిపుల్ ఐటి క్యాంపులోనే జరుగుతాయి. ఒక్కో క్యాంపస్‌లో 1000 సీట్లు, అదనంగా ఈడబ్ల్యుఎస్ సీట్లు 100 ఉన్నాయి. మొత్తం నాలుగు క్యాంపస్‌లలో కలిపి 4400 సీట్లు భర్తీ చేయబోతున్నాం.మెరిట్‌కే ప్రాధాన్యత: పీయూసీకి ఏడాదికి ట్యూషన్ ఫీజు రూ.45 వేలు, ఇంజనీరింగ్‌కు ఏడాదికి రూ.50వేలుగా నిర్ణయించారు. ఆంధ్రేతర రాష్ట్రాల వారికి 25 శాతం సూపర్ న్యూమరరీ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ అభ్యర్థులు ఏడాదికి ట్యూషన్ ఫీజు రూ.1.50 లక్షలు చెల్లించాల్సివుంది. పీయూసీ తర్వాత ట్రిపుల్‌ఐటి నుంచి బయటకు వెళ్లి చదువుకునే అవకాశం కూడా ఉంది. దరఖాస్తులో అభ్యర్థి మెరిట్ కేటగిరీ వారిచ్చిన ప్రాధాన్యం ప్రకారం క్యాంపస్ కేటాయింపు ఉంటుంది. ఒకసారి క్యాంపస్ కేటాయించిన తర్వాత బదిలీలు అనుమతించబోము.రూల్ ఆఫ్ రిజర్వేషన్, ఎస్సీ సబ్‌ప్లాన్ క్లాసిఫికేషన్ ప్రకారం సీట్ల భర్తీ ఉంటుంది. గతంలో మాదిరిగా సీటు దొరుకుతుందో లేదో అనుకుని వేరే కళాశాలలో చేరి మళ్లీ ఇక్కడ సీటు వస్తే అక్కడ నగదు వదులుకుని ఇక్కడకు రావటం వంటి ఇబ్బందులు పడే ప్రసక్తి ఉండదు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఈసారి ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలోని జిల్లాలకు 65.62 శాతం, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ పరిధిలోని జిల్లాలకు 34.38 శాతం కేటాయించాం.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వరం: ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ ప్రోగ్రాంలో భాగంగా రాష్ట్రంలోని నాలుగు ట్రిపుల్ ఐటిల్లో నాణ్యమైన విద్యకు కేరాఫ్‌గా ఉన్నాయి. నాణ్యమైన విద్యను అందిస్తున్న ట్రిపుల్ ఐటిల్లో చేరి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకునేందుకు గ్రామీణ, పేద మధ్యతరగతి విద్యార్థులు మక్కువ చూపుతున్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అత్యున్నత సాంకేతిక విద్యను అందించేందుకు 2008లో రాష్ట్రప్రభుత్వం ట్రిపుల్‌ఐటిలను ప్రారంభించింది. 2014లో రాష్ట్ర విభజన అనంతరం బాసర ట్రిపుల్‌ఐటి కళాశాల తెలంగాణాకు వెళ్లింది. దీంతో 2016 నుంచి రాష్ట్రంలో ఒంగోలు, శ్రీకాకుళంలో ట్రిపుల్‌ఐటిలు ప్రారంభమయ్యాయి. అప్పటి నుంచి ఏటేటా ప్రవేశాలు జరుగుతుండగా వేలాదిమంది చేరుతున్నారు. ఆయా జిల్లాలకు కేటాయించే సీట్ల ఆధారంగా మెరిట్ విద్యార్థులకు అవకాశం లభించనుంది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివిని విద్యార్థులకే ఎక్కువ సీట్లు వచ్చే అవకాశం ఉంది.ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రాధాన్యత ఉంటుంది. విద్యార్థులు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు దరఖాస్తు రుసుం రూ.200, బిసీ, ఈడబ్ల్యుఎస్, ఓసీ అభ్యర్థులు రూ.300 చెల్లించాల్సివుంది. ఒకప్పుడు రాష్ట్రంలో ఇడుపులపాయ, నూజివీడులలో మాత్రమే రెండు ట్రిపుల్ ఐటీలు ఉండేవి. రాష్ట్ర విభజన అనంతరం మరో రెండు ట్రిపుల్ ఐటీలను ఏర్పాటు చేయగా అందులో ఒకటి 2016-17 విద్యాసంవత్సరంలో శ్రీకాకుళంలో నెలకొల్పారు. దీనివల్ల ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల విద్యార్థులకు తక్కువ దూరంలోనే నాణ్యమైన సాంకేతిక విద్య అందుబాటులోకి వచ్చినట్లయింది.డిజిటల్ బోధన: ఆర్జీయూకేటీలో విద్యార్థులకు ఆరేళ్ల సమీకత ఇంజినీరింగ్ కోర్సును అందిస్తున్నాం. పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో డిజిటల్ తరగతి గదుల్లో లెర్నింగ్ బై డూయింగ్ విధానంలో విద్యాభ్యాసం జరుగు తుంది. మొదటి రెండేళ్లు ఇంటర్‌తో సమానమైన పీయూసీ- 1, పీయూసీ- 2 కోర్సును పూర్తి చేయాలి. తరువాత ఇంజినీరింగ్‌లో ప్రవేశాలు పొంది నాలుగేళ్లు చదవాలి. ఒకవేళ మొదటి రెండేళ్ల తరువాత ఇంటర్‌తోనే విద్యార్థి బయటకు వచ్చేందుకు కూడా అవకాశం ఉంది. నిత్యం ఆన్‌లైన్‌లో విద్యాభ్యాసం సాగించే విద్యార్థుల ఒత్తిడిని దూరం చేసేందుకు ఉదయం వ్యాయామం, యోగా, క్రీడలతో విద్యార్థుల రోజువారీ కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. సాయంత్రం క్రీడలు, సంగీతం, నత్యం వంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో శిక్షణ ఇస్తున్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు తరగతులు జరుగుతాయి. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ బడుల్లో చదువుకున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో సాంకేతిక విద్యనందించాలనే లక్ష్యంతో ట్రిపుల్ ఐటీలను ఏర్పాటు చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులకు అదనంగా 4 శాతం మార్కులు జోడించి ఎంపిక జాబితా ప్రకటిస్తాం. జాతీయ నూతన విద్యావిధానానికి అనుగుణంగా కోర్సుల్లో మార్పులు చేశాం. నాలుగు ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశాల ప్రక్రియ పూర్తయ్యాక ప్రాంగణాల మధ్య విద్యార్థులకు అంతర్గత బదిలీ అవకాశం లేదు. కౌన్సెలింగ్ తేదీలతో సహా పూర్తి సమాచారం షషష.తీస్త్రబస్.అఅ వెబ్‌సైట్‌లో విద్యార్థులకు అందుబాటులో ఉంటుంది.

## భూ భారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ : భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా పైలట్ మండలం సైదాపూర్ లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామపంచాయతీ భవనంలో, బొమ్మకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు కలెక్టర్ హాజరయ్యారు. రైతులు, ప్రజలతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే అన్ని మండలాల్లో నూతన చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సైదాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాతిపదికన ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు భూ సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ కోరారు. భూ సమస్యలను పరిష్కరించుకుని, భూ వివాదాలు లేని గ్రామాలుగా పల్లెలను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను మండలంలోని అన్ని గ్రామాల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సైదాపూర్ లోని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20 వ తేదీ వరకు సదస్సులు పూర్తయ్యాక, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని మిగతా అన్ని మండలాలలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని వేరుగా నమోదు చేసి రెవెన్యూ సదస్సులో ముగిసేలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మీ సేవా, ఆన్లైన్లో నమోదు చేయాల్సిన అవసరం ఉంటే రైతులకు సహకరించి నమోదు అయ్యేట్టుగా చూడాలని తెలిపారు. సదస్సులో హుజూరాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, తహసిల్దార్లు కనకయ్య, శ్రీనివాస్, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక కష్టాల్లో పాకిస్తాన్



లాహోర్, మే 13: ప్రస్తుత కాలంలో ఇంటర్నెట్ మన జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా మారిపోయింది. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్ వంటి సోషల్ మీడియాను మనం ప్రతిరోజూ ఉపయోగిస్తాం. కానీ భారతదేశంలో ఇంటర్నెట్ చాలా చౌకగా లభిస్తుంది. అదే మన పొరుగు దేశం పాకిస్తాన్‌లో రెండింతల ధర పలుకుతుంది. ఆశ్చర్యంగా ఉంది కదూ? మరి పాకిస్తాన్‌లో ఇంట ర్నెట్ ఎంత ఖరీదైనదో, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటివి వాడటానికి ఎంత ఖర్చవుతుందో వివరంగా తెలుసుకుందాం. పాకిస్తాన్‌లో 1 ఉః ఇంటర్నెట్ డేటా సగటు ధర దాదాపు రూ.30. అదే భారతదే శంలో ఈ డేటా రూ.12-రూ.14కి లభిస్తుంది. అంటే పాకిస్తాన్‌లోని ప్రజలు వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి యాప్‌లను ఉపయోగించడానికి భారతదేశం కంటే రెండింతల కంటే ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నారు. పాకిస్తాన్‌లో ప్రతి ఒక్కరూ రోజుకు 1 డేటాను ఉపయోగిస్తే నెలకు వారికి దాదాపు రూ.900 వరకు ఖర్చు అవుతుంది. అదే భారతదే శంలో ఈ ఖర్చు రూ.300-రూ.400లో ముగుస్తుంది. దీని కారణం గా పాకిస్తాన్‌లోని ప్రజలు సోషల్ మీడియా, వీడియో యాప్‌లను కొంచెం ఆలోచించి వాడుకుంటారు.భారతదేశమే కాకుండా, బంగ్లాదేశ్ కూడా పాకిస్తాన్ కంటే చౌకగా ఉంది. బంగ్లాదేశ్‌లో 1 ఉః డేటా ధర దాదాపు రూ.26, ఇది పాకిస్తాన్ కంటే రూ.4 తక్కువ. దీని అర్థం దక్షిణ ఆసియాలో పాకిస్తాన్ అత్యంత ఖరీదైన ఇంటర్నెట్ ఉన్న దేశాలలో ఒకటి.పాకిస్తాన్‌లో ఖరీదైన ఇంటర్నెట్ ప్రభావం అక్కడి ప్రజలపై స్పష్టంగా కనిపిస్తుంది. అక్కడి చాలా మంది యువకులు ఆన్‌లైన్ క్లాసులు, ఫ్రీలాన్సింగ్ లేదా డిజిటల్ మార్కెటింగ్ వంటి పనులకు దూరంగా ఉంటున్నారు. ఎందుకంటే వారికి డేటా కొనడం కష్టంగా ఉంటుంది. అదే భారతదేశం వంటి దేశంలో చౌకైన ఇంటర్నెట్ డిజిటల్ ఇండియాను ప్రోత్సహిస్తోంది.అత్యంత చౌకైన ఇంటర్నెట్ ఎక్కడ లభిస్తుందో తెలుసా.. వరల్డ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా అత్యంత చౌకైన ఇంటర్నెట్ డేటా ఇజ్రాయెల్‌లో లభిస్తుంది. ఇక్కడ 1ఉః డేటా సగటు ధర 0.04 జూ డాలర్లు (సుమారు రూ.3.42). రెండవ అత్యంత చౌకైన డేటా కలిగిన దేశం ఇటలీ. ఇటలీలో 1 ఉః డేటా కేవలం రూ.9.91కి లభిస్తుంది.

## ఈ నేల 20 న సార్వత్రిక సమ్మెకు మద్దత్తుగా గ్రామీణ బంద్ ను జయప్రదం చేయండి

### వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్




కరీంనగర్ మే 13:దేశంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, వ్యవసాయ, రైతు కార్మిక వ్యతిరేక విదానాలకు నిరసనగా ఈ నేల 20 తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దత్తుగా గ్రామాల్లో వ్యవసాయ కూలీలు గ్రామీణ బంద్ నిర్వహించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ పిలుపునిచ్చారు మంగళవారం రోజున స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాల సమావేశం జరిగింది ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ చాయ్ వాలా పేరుతో దేశంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ, ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ, హక్కులను హరిస్తున్నారని,44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లుగా తెచ్చారని, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ దేశ సంపదను అదాని, అంబాని లకు కట్టబేడుతున్నారని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పెద బడుగు బలహీన వర్గాలకు చేతి నిండా పని కల్పించాలనే లక్ష్యంతో యుపిఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం అమలు చేసి కోట్లాది మంది కూలీలకు పని కల్పిస్తుంటే నరేంద్రమోడీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తున్నా రని, అందులో భాగంగానే కేంద్ర బడ్జెట్లో నిధుల కేటాయింపులో కోత విధిస్తున్నారని, పని రోజులు తగ్గిస్తున్నారని, పని ప్రదేశాల్లో పనికి ముందు పనికి తర్వాత కూలీలను ఫోటో అప్లోడ్ చేసే విదానాన్ని తెచ్చారని అన్నారు. ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించా లని, రోజు వారి కూలీ 600 చెల్లించాలని, వేసవి భృతి యధావిధిగా కొనసాగించాలని, పని ప్రదేశాల్లో కొలుతలు లేకుండా పని కల్పించి బిల్లులు చెల్లించాలని,ఆధార్, జాబ్ కార్డు, బ్యాంక్ అకౌంట్ అనుసం ధానం చేయడం ఆపాలనే, ఉపాధి కూలీలకు ఇన్సూరెన్స్ అవకాశం కల్పించాలని, ఉపాధి హామీ పథకం రద్దు చేసే కుట్రలను మానుకోవా లని కోరుతూ 20 వ తేదీన కూలీలు ఉపాధి హామీ పనులను బంద్ చేసి దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని సృజన్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బి కె యం యు జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్, ఏఐఏ డబ్లు యు జిల్లా ఉపాధ్యక్షులు రాయికంటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిసుంకరి సంపత్ నాయకులు నల్లగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బంధన్ ఆసుపత్రి పై చర్యలు ఉన్నట్ల లేనట్టా

### బంధన్ ఆసుపత్రి పై ప్రజల్లో అనుమానాల జోరు

ప్రతినిధి వరంగల్: ప్రజల ప్రాణాలను హరిస్తున్న బంధన్ ఆసుపత్రి పై చర్యలు ఉన్నట్టా లేనట్టా అని నగరంలో ప్రజలు సర్వత్ర చర్చించుకుంటున్నారు హనుమకొండ నగరం నడిబొడ్డున ఉన్న బంధన్ ఆసుపత్రి ఇటీవల పలువురు రోగుల ప్రాణాలు అరిస్తుండడంతో ఆసుపత్రి పై ప్రజల్లో పలు అనుమానాలు చోటుచేసుకున్నాయి సంవత్సరం నరకాలంగా బంధన్ ఆసుపత్రి నిర్వహణపై నీలి నీడలు నెలకొన్నాయి ఆసుపత్రిలోకి రోగులను తీసుకువెళ్లాలంటేనే జడ్చుకునే పరిస్థితి ఏర్పడిందని నగర ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గతంలో పట్టణంలో పనిచేస్తున్న ఓ జర్నలిస్ట్ చికిత్స నిమిత్తం బంధన్ ఆసుపత్రిలో చేరగా అతన్ని ప్రాణం చివరి అంచల వరకు తీసుకువెళ్లి బదిలీ వేశారు ఈ క్రమంలో అతను అనేక రకాల ఇబ్బందులతో బ్రతుకు బండిని పీడ్చుకోవస్తున్నాడు పని నిర్వాకానికి బంధన్ ఆసుపత్రి వైద్యులే కారణమని నగర ప్రజలు ఆరోపిస్తున్నారు అదేవిధంగా ఇటీవల వరంగల్ పట్టణంలోని రంగసాయిపేట గ్రామానికి చెందిన రవీందర్రావు ఆదివారం సాయంత్రం చికిత్స నిమిత్తం బంధన్ ఆసుపత్రిలో చేరాడు అతనికి వందన ఆస్పత్రి వైద్యులు అనేక రకాల పరీక్షలు నిర్వహించి చికిత్సలు చేశారు సోమవారం ఉదయం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రవీందర్రావు అనే రోగి ఆకస్మికంగా మృతి చెందినట్లు బంధన్ ఆసుపత్రి వైద్యులు ఆయన కుటుంబ సభ్యులకు తెలిపారు దాంతో కుటుంబ సభ్యులు కంగుచున్నారు ఇంటి వద్ద నుండి ఆసుపత్రి వరకు హాయిగా కాటునొప్పితో నడిచి వచ్చిన తమ తండ్రి మరణించడం ఏమిటని లబోదిబో మొత్తుకున్నారు గంట గంటకు రవీందర్రావుకు ఎలాంటి ప్రమాదం లేదని తెలిపిన వైద్యులు చివరి నిమిషంలో మృతి చెందాడని చెప్పడం పట్ల కుటుంబ సభ్యులు తీవ్రమైన అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందకపోవడంతో పాటుగా ఆసుపత్రులు పనిచేసే వైద్యులు బిఎంఎస్ తో పాటు ఇతర నిపుణులు కానీ వైద్యులు చికిత్సలు చేస్తున్నారని రవీందర్ రావు కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు కొద్దికాలంలోనే బంధన్ ఆస్పత్రిలో ఇద్దరు రోగులు మృతి చెందడం పట్ల ప్రజలు తీవ్రంగా వ్యక్తం చేస్తున్నారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రులను నిర్వహించడంతోపాటు నిపుణులు కానీ వైద్యులతో వైద్య సేవలు అందించడం రోగుల పాలిట శాపంగా మారుతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు గతంలో అపెండెక్స్ నొప్పితో ఆసుపత్రిలో చేరిన వ్యక్తి చికిత్స పొందుతూనే బంధన్ ఆసుపత్రిలో మరణించినట్లు ఆరోపణలు వచ్చాయి ఈ పరిణామాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి ఆసుపత్రి పై తీవ్రమైన చర్యలు తీసుకొని దాన్ని అనుమతిని రద్దు చేయాలని ప్రజలు ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. బంధన్ ఆసుపత్రి పై అనుమానాలు: హనుమకొండ నగరం నడి ఒడ్డున నిర్వహిస్తున్న బంధన్ ఆసుపత్రి నిర్వహణపై ప్రజల్లో పలు అనుమానాలు చోటుచేసుకున్నాయి బంధన్ ఆసుపత్రిలో వైద్యులు నాణ్యమైన వైద్య సేవలు అందించకపోవడం వల్ల రోగులు మరణిస్తున్నారని అపవాదులు వినిపిస్తున్నాయి సంవత్సరంన్నార కాలంగా బంధన్ ఆసుపత్రిలో ఇద్దరు రోజులు చికిత్స పొందుతూ ఆకస్మికంగా మరణించడం పట్ల ప్రజల్లో తీవ్రమైన భయాందోళన నెలకొన్నాయి ఈ క్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రజల ప్రాణాలను భావిస్తున్న బంధన్ ఆసుపత్రి పై కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు బంధన్ ఆసుపత్రికి రోగులను తీసుకువెళ్లాలంటే భయపడి పరిస్థితి ఏర్పడిందని ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు ఆదివారం చికిత్స నిమిత్తం బంధన్ ఆసుపత్రిలో చేరిన రవీందర్రావు కుటుంబ సభ్యులు ఈ విషయమై హనుమకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది ఇది ఇలా ఉంటే ఆసుపత్రి యజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలనే ప్రజల ప్రాణాలు పోతున్నాయని మృతుల కుటుంబ సభ్యులు తీవ్రంగా విమర్శిస్తున్నారు అనుభవం లేని వైద్యుల చేత పరీక్షలు సేవలను కొనసాగిస్తుండడం పట్ల తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు బంధన్ ఆసుపత్రి యజమాన్యంపై హత్యనిరం కింద కేసు నమోదు చేసి మందన ఆసుపత్రి మూసివేయాలని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు మందన ఆసుపత్రి పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వెనకాడికి వేయడం ఏమిటని ప్రజలు నిలదీస్తున్నారు చర్యలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ముందుకు రానట్లయితే ఆసుపత్రి ముందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ప్రజలతో కలిసి ఆందోళన చేపట్టవలసి వస్తుందని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి రొయ్యల రాజు అన్నారు. ఈ విషయమై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వివరణ కోరగా బంధన్ ఆసుపత్రి నిర్వాకంపై అధ్యయనం చేస్తామన్నారు.

## ఆంధ్రావాళ్లు...నాన్ లోకల్

### టాప్ ర్యాంక్ వచ్చిన లాభం లేదు

హైదరాబాద్, మే 13: తెలంగాణ ఎంసెట్ ఫలితాల్లో ర్యాంకులు సాధించిన ఏపీ విద్యార్థులకు బ్యాడ్‌న్యూస్. టాప్ ర్యాంకులు సాధించినా సీట్లు మాత్రం రావు. ఈ విద్యా సంవత్సరం నుండి అమల్లోకి వస్తున్న కొత్త నిబంధనల ప్రకారం వారికి కన్వీనర్ కోటాలో 15 శాతం సీట్లు పొందే అవకాశం లేదు. విభజన చట్టంలోని పదేళ్ల గడువు ముగియడంతో.. తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుం ది. కన్వీనర్ కోటాలోని 85 శాతం సీట్లు స్థానికులకు కేటాయిస్తుం డగా.. మిగిలిన 15 శాతం స్థానికేతర కోటా సీట్లు కూడా తెలంగాణ మూలాలున్న కుటుంబాల విద్యార్థులకే దక్కుతాయి.అంటే ఏపీ సహా.. ఇతర రాష్ట్రాల విద్యార్థుల తల్లిదండ్రులు తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులైతేనే వారు ఈ కోటాకు అర్హులు. గత పదేళ్లలో ఏటా ఈ 15 శాతం కోటాలో 3,500 నుండి 4,000 సీట్లు ఏపీ విద్యార్థులకు దక్కేవి. ఈసారి ఆ అవకాశం లేకపోవడంతో తెలంగాణ విద్యార్థులకు ఆ మేరకు ప్రయోజనం చేకూరనుంది. దీనివల్ల ఈసారి మంచి కాలేజీల్లో కటాఫ్ ర్యాంకులు పెరిగే అవకాశం ఉంది. హైదరాబాద్ నగరంలో ఇంటర్ చదివినప్పటికీ.. స్థానిక కోటా కింద సీటు పొందాలంటే విద్యార్థులు 6 నుండి ఇంటర్ వరకు ఏడేళ్లలో నాలుగేళ్ళ తెలంగాణలో చదివి ఉండాలి. దీంతో హైదరాబాద్‌లోని కార్పొరేట్ కాలేజీల్లో ఇంటర్ చదివిన చాలా మంది ఏపీ విద్యార్థులు స్థానికేత రులుగా పరిగణించబడతారు.

జననినాదం

## వానా కాలం వస్తోంది... రిపేర్ ఎప్పుడు

ఖమ్మం, మే 13: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం--చర్ల మండలాల సరిహద్దు ప్రాంతం లోని తాళి పేరు ప్రాజెక్టు ఆర్ సి సి ఛానల్ లక్ష్యం నేరుగారితోంది. సుమారు 3100 ఎకరాలకు సాగునీరు అందించేందుకు 1998 లో ప్రారంభించిన తల్లి పేరు ఆర్సిసి ఛానల్ లీకులమయంగా మారి రైతులకు సాగునీరు అందించడం లేదుఆసియా ఖండంలోనే అతిపెద్ద నిర్మాణంగా పేరుగాంచిన మారేడు బాకా లో ఆర్ సి సి ఛానల్ శిథిలావస్థకు చేరి రైతుల పాలు శాపంగా మారింది. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రైతులకు సాగునీరు అందించాలని లక్ష్యంతో అప్పటి ప్రభుత్వం తాళిపేరు ప్రాజెక్టు ఎడమ కాలువ పరిధిలోని ఎల్డి 4పై నిర్మించిన ఈ ఆర్ సి సి ఛానల్ ఆయకట్టు చివర ఉన్న సింగారం, గంగా రం ,నిమ్మలగూడెం, ఎన్ లక్ష్మీపురం, పాలూరిపేట ప్రాంతాల్లో మూడు వేల ఒక వంద ఎకరాలకు సాగునీరు అం దించాల్సి ఉంది.1998లో చేపట్టిన నిర్మాణం పట్టుమని రెండు సంవత్సరాలు మాత్రమే కాలువల ద్వారా సాగునీరు అందింది. ఆ తర్వాత 2019లో కాలువలకు గండ్లు పడటం ద్వారా సాగునీరు సరఫరా నిలిచిపోయింది. ఆ సమయంలో తవ్విన కాలువలు కేవలం అలంకారప్రాయంగా మిగిలాయి.తాళి పేరు ఎడమ కాలువలో భారీగా పోడిక ఏర్పడడం తోపాటు ఆ యకట్టు పెరగడంతో ఎల్డి 4లో ఆర్ సి సి ఛానల్ కలిపే ప్రాంతం వరకు సాగునీరు అందడం లేదు. కాలువ ఎగువన వానాకా లం పంట పూర్తి అయిన తర్వాత మాత్రమే ఆర్ సి సి ఛానల్ వరకు సాగునీరు అందుబాటులోకి వస్తుంది. ఆర్ సి సి ఛానల్ శిథి లమై నేరు వృధాగా పోతున్న అధికార యం త్రాంగం పట్టించుకోవడం లేదని, మన మతలపై దృష్టి సారించడం లేదని లేదని రైతుల ఆరోపిస్తున్నారు.వచ్చే వర్షాకాలం నాటికైనా ఆర్సీసీ ఛానల్ మరమ్మతులు పూర్తి చేసి కా లవ చివరి వరకు ఉన్న భూములకు సాగునీ రు అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై తాళి పేరు ప్రాజెక్టు ఈ ఈ ఎస్ డి అహమ్మద్ జానీ ని వివరణ కోరగా నెలరోజుల క్రితమే తాను బాధ్యతలు చేపట్టానని, దుమ్ముగూడెం మండల కు చెందిన ఆర్సీసీ కెనాల్ అంశం తన దృష్టిలో లేదన్నారు. తెలుసుకొని పరిస్థితిని పర్యవేక్షిస్తానన్నారు.

## ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలందించాలి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



జయశంకర్ భూపాలపల్లిమే 13: ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వైద్యులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళ వారం భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే సందర్శించారు. ఆస్పత్రిలో పలు వార్డుల్లో చికిత్స పొందుతు న్న రోగులను పరామర్శించారు. వారి వివరాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య చికిత్సను అందించారని ఆసుపత్రి సూపరింటెండెంట్ కు సూచించారు. అనంతరం ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరత, సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ తదితర విషయాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎమ్మెల్యేకు వివరించారు. అట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి లో నిర్వహించిన అంతర్జాతీయ నర్సు దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఆసుపత్రి వెనకాల ఉన్న చిన్న పిల్లల విభా గాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# కగార్‌పై కొత్త ప్రతిపాదనలు



'ఆపరేషన్ కగార్' కాల్పుల విరమణను కోరుతూ మావోయిస్టు పార్టీ ఇటీవల కేంద్ర ప్రభుత్వానికి చేసిన ప్రతిపాదనకు భిన్నంగా ఇప్పుడు కొన్ని కొత్త ప్రతిపాదనలు ముందుకువచ్చాయి. 'శాంతి చర్చల కో ఆర్డినేషన్ కమిటీ' పేరిట వచ్చిన ఆ ప్రతిపాదనలో గమనార్హమైన విశేషం ఒకటున్నది. శాంతిచర్చలు జరగవలసింది తమకు, ప్రభుత్వానికి మధ్య అన్నది మావోయిస్టుల వైఖరి కాగా, వారితో మాత్రమే కాదని, ఆదివాసీలతో, పౌరహక్కుల వారితో కూడానని ఈ కమిటీ కోరుతున్నది. ఈ మాటల అర్థ తాత్పర్యాల్లోకి వెళ్తే మనకు అనేకం కన్పిస్తాయి.ఆ చర్చలోకి వెళ్లేముందు కొన్ని మాటలు చెప్పుకోవాలి. కమిటీ వారు తమ లేఖను కేంద్ర ప్రభుత్వానికి గాక కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు రాశారు. కాల్పుల విరమణ కోసం కేంద్రాన్ని ఒత్తిడి చేయాలని, ఈ విషయం 'ఇండియా' కూటమిలోని పార్టీల దృష్టికి కూడా తీసుకువెళ్లాలని కోరారు. ఈ మేరకు ఖర్గే ఏమి చేయగలరో వేచి చూడవలసి ఉంటుంది. కమిటీ లేఖలో కాల్పుల విరమణ, శాంతి చర్చల ప్రస్తావనలు మాత్రమే లేవు. 'దశాబ్దాలుగా ఆ ప్రాంతాల్లో కొనసాగుతున్న దోపిడీ, భూముల స్వాధీనం, ప్రజా సమస్యల పట్ల వ్యవస్థల నిర్లక్ష్యం, తదితర కారణాల వల్ల ఈ విపత్కర పరిస్థితి తలెత్తటం' అనే ముఖ్యమైన మాట ఉన్నది. అదేవిధంగా, 'ఆదివాసీల రాజ్యాంగ హక్కుల కోసం పోరాడుతూ జైలుపాలైన ఆదివాసీ నేతలు, ఇతర హక్కుల నేతల' గురించి కూడా పేర్కొన్నారు.నక్సలిజం విషయం ఆషామాషీ వ్యవహారం కాదు. అందుకు గల కారణాలు, చరిత్ర చాలా ఉన్నాయి. అది తేలికగా తేలేది కాదు. కేవలం కాల్పులు, వాటి విరమణలకు పరిమితమైనది కాదు. ఇదంతా రాయటం ఎందుకంటే, ఆదివాసీ ప్రాంతాల్లో 'దశాబ్దాలుగా' జరుగుతున్నదంటున్న దానిలో ఆరంభ పాత్ర, దీర్ఘకాలపు పాత్ర మల్లికార్జున ఖర్గే పార్టీది. అందువల్ల కమిటీ వారు సమస్యను ఆ పార్టీ దృష్టికి తీసుకుపోరాదని అనటం లేదు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర తప్పదు.కానీ, కాంగ్రెస్ పార్టీ ఒకవైపు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి కాల్పుల విరమణకు ప్రయత్నిస్తూనే, మరొకవైపు అసలు నక్సలిజానికి కారణాలు? తాము పాలించిన దశాబ్దాల కాలంలో వాటి పరిష్కారానికి చేసిన ప్రయత్నాలు? వాటి నికర ఫలితాలు? ఆ ఉద్యమం అణచివేతకు స్వయంగా తాము తీసుకున్న చర్యలు 'ఆపరేషన్ కగార్'కు ఏ విధంగా భిన్నమైనవి? నక్సలిజం సమస్య పరిష్కారానికి తమతో పాటు తమ 'ఇండియా' కూటమి మిత్రుల సమగ్రమైన విధానం ఏమిటి? దానిని తాము పాలిస్తున్న రాష్ట్రాలలో అమలుపరచగలరా? ఒకవేళ భవిష్యత్తులో కేంద్రంలో అధికారానికి వచ్చినట్టయితే ఆ విధానం కొనసాగించగలరా? ప్రస్తుతానికి మోదీ ప్రభుత్వానికి ఆ కోణం నుంచి చేయగల ప్రతిపాదనలేమిటి? అనేవి కూడా చర్చించి ఒక విధానం రూపొందించి, ఆదివాసీలకు, తక్కిన దేశానికి వివరించటం అవసరం. అప్పుడు, కాంగ్రెస్ పార్టీ వెనుకటి రికార్డు ఎట్లున్నా, భవిష్యత్తు గురించి, వారి విధానాలపై, నిజాయితీపై దేశం చర్చించి అర్థం చేసుకునేందుకు, వారిని నమ్మాలో లేదో తేల్చుకునేందుకు వీలు కలుగుతుంది.లేనట్టయితే, ఏఐసీసీ అధ్యక్షుడు అనేకానేక ఇతర విషయాలలో వలెనే ఈ కమిటీ అంశంలో నూ కేంద్ర ప్రభుత్వానికి ఒక మొక్కుబడి లేఖ రా సి చేతులు దులుపుకోవటం అవుతుంది. ఇంత కూ కమిటీ వారు ఆయనకు నేరుగా కాక బహిరంగ లేఖ రాసినందున, అది ఆయన పట్టించుకునేది లేనిదీ తెలియదు. లేక, కమిటీ వారు ఆ లేఖ ను తనకు నేరుగా కూడా పంపుతారేమో తెలియ దు. అదెట్లా జరిగినా, పైన అనుకున్నట్టు, కాంగ్రెస్ నాయకత్వం ప్రభుత్వ నాయకత్వానికి లేఖ రాస్తూనే, పైన పేర్కొన్న విధానపరమైన స్పష్టతలు ఇవ్వటం అవసరం. లేనట్టయితే, తాము రాష్ట్రాల లో, కేంద్రంలో పాలించిన ప్రతిసారీ ఆదివాసీల పీడన, అణచివేత కొనసాగినట్టు, మున్ముందు కూ డా ఆ పనిచేయబోరన్న కనీసపు ఆశాభావమైనా ఆదివాసీలకు, తక్కిన సమాజానికి కలుగబోదు.కాల్పుల విరమణ, శాంతి చర్చల ప్రయత్నాలలో కొట్టవచ్చినట్టు కనిపిస్తున్న కొరత ఒకటున్నది. ఇందులో స్వయంగా ఆదివాసీ సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖుల పేర్లు కనిపించటం లేదు. వారి కోసం కృషిచేసే మైదాన ప్రాంతాల వారు మాత్రం అనేకులున్నారు. ప్రస్తుత కో ఆర్డినేషన్ కమిటీ ఆదివాసీ గ్రూపులు, ఆదివాసీ నేతలు అంటూ మాట్లాడటం బాగున్నది గాని, ఆ లేఖ సంతకందార్లలో ఆదివాసీలు కనిపించరు. ఇతరత్రా స్వయంగా ఆదివాసీలు కొన్ని చిన్న బృందాలుగా ఏర్పడి ఈ చర్చలలో పాల్గొంటున్నారు. అది ఆహ్వానించదగినది.కానీ, అవి ప్రాచుర్యం లేని చిన్న గ్రూపులు అయినందున ఎవరి దృష్టికి రావటం లేదు. మావోయిస్టు పార్టీ తనదే సర్వాధిపత్యం అనుకుంటుంది గనుక, ఆదివాసీలను అనుచరులుగా మాత్రమే చూస్తుంది గనుక, తమ అనుబంధ పౌరహక్కుల సంస్థలలోనూ వారిని ముందుకు తీసుకురాకపోవటాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ, మైదాన ప్రాంత మేధావులు కూడా ప్రస్తుత కో ఆర్డినేషన్ కమిటీ తరహాలో వారికి చోటు కల్పించరు. కాల్పుల విరమణ, శాంతి చర్చల ప్రయత్నాలలో కొట్టవచ్చినట్టు కనిపిస్తున్న కొరత ఒకటున్నది. ఇందులో స్వయంగా ఆదివాసీ సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖుల పేర్లు కనిపించటం లేదు.మరొక స్థాయిలో మాట్లాడాలంటే, ఆదివాసీ సమాజాలకు చెందిన ప్రజాప్రతినిధులు, విద్యావంతులు, ఎంతో కొంత సంపన్నులు అయినవారి సంఖ్య తక్కువేమీ కాదు. నక్సలిజం, దాని అణచివేతలు మొదలై సాగుతున్న ఐదున్నర దశాబ్దాల కాలంలో తమ సమాజాన్ని కాపాడుకునేందుకు వారు చేసినదేమిటనేది వేరే విషాద చరిత్ర. అదే స్థితి 'ఆపరేషన్ కగార్' సందర్భంలోనూ కనిపిస్తున్నది. ఎప్పుడూ వినిపించని ఆదివాసుల గొంతు ఇప్పుడూ వినిపించటం లేదు. ఎవరూ వినిపించనివ్వటం లేదు. అందరికీ వారు ఒక ఇంధనం మాత్రమే. ఇంతకూ మావోయిస్టు పార్టీ కాల్పుల విరమణను కోరుతున్నది ఎందుకోసం? ప్రస్తుతం తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నందున ఈ గండం గడిచి గట్టెక్కేందుకా లేక, ఒకవేళ మోదీ ప్రభుత్వం నిజంగానే కాల్పులు విరమించి చర్చలకు ఆహ్వానిస్తే భవిష్యత్తుకు సంబంధించి అజెండా ఏమైనా ఉన్నదా? తమ అజెండా రాజ్యాంగపరమైన పరిపాలన, సంస్కరణల పరిధిలో ఉండి అందుకు ప్రభుత్వం అంగీకరిస్తే ఉద్యమ విరమణగా ముగుస్తుందా? ఆయుధాలను వదలటమవుతుందా? ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆయుధాలకు తావులేదన్న వాదన ప్రభుత్వం నుంచి వస్తే ఏం చేస్తారు? అట్లాగాక, తమ అజెండాలో ప్రస్తుత రాజ్యాంగాన్నీ, వ్యవస్థనూ అంగీకరించబోము, కనుక ఆయుధ విరమణ ఉండదు, కాల్పుల విరమణ మాత్రమే అన్నది అజెండా అవుతుందా? ప్రస్తుతం తమ వైపు నుంచి ఆరు నెలలు ప్రకటించింది కాల్పుల విరమణే గాని ఆయుధాలు పక్కనపెట్టడం కాదు, విసర్జించటమూ కాదు. అటువంటి స్థితిలో, ప్రస్తుతం పూర్తి పైచేయిగా ఉన్న ప్రభుత్వం కాల్పుల విరమణకు ఎందుకు అంగీకరిస్తుందసలు? పోరాట విరమణ జరుగదు, కాల్పుల విరమణ మాత్రమే అంటే అమిత్ షా ఒప్పుకొంటారా? రాజ్యాంగం, చట్టాల అమలు గురించి మాట్లాడటం ఒక పరిధి విషయం. అది ఎవరు ఎంతైనా మాట్లాడవచ్చు. కానీ రాజ్యాంగాన్ని, వ్యవస్థను నిరాకరించటమనే సిద్ధాంతం మౌలికంగా భిన్నమైనది. ఆ విషయమై ఏమి మాట్లాడుతారు? మేము నిరాకరిస్తాము, మీరు మాత్రం కట్టుబడండి అంటూ చేసే సూత్రీకరణలు మేధోపరంగా బాగానే ఉంటాయి. కాని వారే అనే 'బూర్జువా, దోపిడీ వ్యవస్థ' అందుకు అంగీకరిస్తుందనుకోవటం, ఆ ప్రకారం రకరకాల చతురమైన తార్కిక వాదనలు చేయటం పూర్తి అవాస్తవికమైన బలహీనత. ముందు కాల్పులు విరమించండి, రాజ్యాంగ విషయాలు, ఇతర విషయాలు తర్వాత కూర్చుని మాట్లాడుకోవచ్చుననటం తమ అమాయకత్వమైనా కావాలి, హోంమంత్రి అమిత్ షా అమాయకుడని భావించటమైనా కావాలి. పైగా ప్రభుత్వంతో తాము సమాన స్కంధ స్థితిలో ఉన్నామనే అవాస్తవిక, స్వీయ భ్రమాత్మక ధోరణి కూడా మావోయిస్టుల ప్రకటనలలో కనిపిస్తున్నది. అటువంటి టేబుల్ కేంద్రం- నాగాల చర్చల వంటి సందర్భాలలో చూశాం. రాజశేఖరరెడ్డి ప్రభుత్వ కాలంలో చూశాం. ప్రస్తుతం పరిస్థితి మోదీ పాలనలో పలు విధాలుగా మారింది. పార్టీ కూడా అనేక విధాలుగా బలహీనపడింది. కనుక సమాన స్కంధత లేదు. మరొకవైపు ఆదివాసీల సమస్య తీవ్రత మారలేదు. వారి సమస్యలు, పార్టీ వైఫల్యాలు, కేంద్రం తీవ్ర వైఖరి అనే మూడింటి మధ్య చిక్కుకొని ఆదివాసీలు అనునిత్యం బలవుతున్నారు. వ్యవస్థకు బలి కావటం ఒకటైతే, కనీసం ఇటీవలి సంవత్సరాల విఫల ఉద్యమానికి బలి కావటం మరొకటిగా ఉంది. కో ఆర్డినేషన్ కమిటీ తన లేఖలో, ఆదివాసీలను చర్చల్లో భాగస్వాములు చేయాలనే ప్రతిపాదనను తెచ్చి మంచిపని చేసింది. కాల్పుల విరమణ ఒక కోణమైతే, అంతకన్న అనేక రెట్లు ముఖ్యంగా, ఆదివాసీలు సంఘాలు, ప్రజాప్రతినిధులు, ఇతర ముఖ్యులు, వారికోసం కృషిచేస్తున్న మైదాన ప్రాంతాల ప్రముఖులూ మావోయిస్టు పార్టీకి సమాంతరంగా సమస్యలపై విడిగా ఒక అజెండాను, ఒక ఉమ్మడి బలమైన వేదికను రూపొందించుకొని గరిష్ఠ స్థాయిలో సాధించుకునేందుకు ప్రయత్నించగలిగితే ఉపయోగం ఉండగలదు. నక్సలైట్ ఉద్యమం ఒక దశ వరకు తన పోరాటాల ఒత్తిడితో ప్రభుత్వాల నుంచి ప్రజల కోసం ప్రత్యక్షంగా, పరోక్షంగా తగినన్ని సాధించిన మాట నిజం. కానీ, వివిధ కారణాల వల్ల ఆ దశ గడిచిపోయిందని గుర్తించాలి.

## ఉద్యోగాలు ఇప్పించండి... మంత్రిని కోరిన రత్నాపూర్ వాసులు



కమాన్ పూర్ మే 13: రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న కోకా కోలా కంపెనీలో స్థానిక యువకులకు అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును గ్రామస్తులు కోరారు. హైదరాబాద్ లోని సచివాలయంలో రత్నాపూర్ గ్రామానికి సంబంధించిన రైతులు మంత్రిగారిని కలిసి రత్నాపూర్ లో నిర్మిస్తున్న ఇండస్ట్రియల్ కారిడార్ కోక కోలా కంపెని ఈ ప్రాంతంలో నేలకొల్పడం ద్వారా నిరుద్యోగులైన యువతకు తమ స్వగ్రామం మరియు తమ ప్రాంతంలోనే మెరుగైన ఉద్యోగం లభిస్తుందని మంత్రివర్యులు తెలియజేశారు. భూమి కోల్పోయిన ప్రతి రైతు కుటుంబానికి సరియైన నష్టపరిహారం మరియు రత్నాపూర్ ప్రజలకు ఉద్యోగ భద్రత కల్పిస్తానని హామీ ఇచ్చారు. మరి ముఖ్యంగా రత్నాపూర్ గ్రామ మరియు రామగిరి మండల మహిళా మాతలకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా ప్రముఖ కుట్టు మిషన్ సంస్థ అయిన ఉషా కంపెనీ వారిచే మహిళలకు ట్రైనింగ్ ఏర్పాటు చేయించి రాబోవు రోజులలో ఇక్కడే వస్త్ర పరిశ్రమలకు సంబంధించిన ఎంవోయూ అయ్యేలా చేయించి మహిళ మాతలకు ఆర్థిక స్వేచ్ఛను కల్పించడంలో ముందుండి ఈ ప్రాంతానికి డెవలప్ చేస్తానని మంత్రి గంట పదంగా చెప్పారు.. రత్నాపూర్ రైతు సోదరులు స్వచ్ఛందంగా తమ భూమిని అభివృద్ధి కోసం ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమం లో మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్ రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న, మాజీ సర్పంచ్ ఎరుకల బాపురావు, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య పొన్నం శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ యువ నాయకుడు మట్ట రాజకుమార్ రైతులు కొండ్రు అంజన్న కొడాలి సాది ధర్మముల వెంకటేష్ కండె పోషం,కెక్కర్ల శ్రీనివాస్ దాసరి రామచంద్ర తొట్ల రాయమల్లు యాదవ్ కండె గట్టయ్య, మన్నాల రవీందర్ మండల మన్నాల రాజు,దాసరి సురేష్, గొర్రె కొమురయ్య యాదవ్ , బెజ్జాల లక్ష్మణ్, బెజ్జాల,రాజేష్, అంగూరి నారాయణ, బెజ్జాల సదానందం మన్నల లాలు మన్నల శ్రీనివాస్ సాయి సంజయ్ వర్మ, రావికంటి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వర స్వామి,ఎల్లమ్మ వనం మైసమ్మల ఆలయంలో పూజలు..ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, మే13నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామంలో గౌడ సంఘ కుల దేవతలు శ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి,ఎల్లమ్మ,వనం మైసమ్మ తల్లిల ఉత్సవాలలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని, కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొట్టు పెద్ద మనిషి కట్ల సుధాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ ఆరెల్లి వేణు గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, బొబ్బాల రమణారెడ్డి, కత్తి కిరణ్ గౌడ్, దుపటి మల్లయ్య గౌడ్,బోడిగే క్రాంతి కుమార్ గౌడ్, వేముల సాంబయ్య గౌడ్, బత్తిని రాజేందర్, బొబ్బాలా రమణారెడ్డి, గాజుల రమేష్, సతీష్ రెడ్డి,గౌడ కుల పెద్దలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోరిగాం ఘటనపై రెవెన్యూ శాఖపై విమర్శలు

నిర్మల్ : నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని బోరిగాం గ్రామంలో సోమవారం చోటుచేసుకున్న ఉద్రిక్తతల నేపథ్యంలో రెవెన్యూ శాఖపై గ్రామస్థులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రభుత్వ భూమిలో బుద్ధ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఒక వర్గం చేపట్టేందుకు యత్నించగా, మరొక వర్గం వ్యతిరేకించడంతో వాగ్వివాదం చివరికి రాళ్లదాడికి దారి తీసింది.ఈ భూమిపై గత కొంతకాలంగా గ్రామంలోని రెండు వర్గాల మధ్య వివాదం కొనసాగుతోందని సమాచారం. దీనిపై రెవెన్యూ అధికారులు తహశీల్దార్ శ్రీకాంత్ నుండి ఆర్డీవో వరకు, ఇరు వర్గాలతో చర్చలు చేసినప్పటికీ, సమస్యకు స్పష్టమైన పరిష్కారం లేకపోవడమే తాజా ఉద్రిక్తతలకు కారణమని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గతంలోనే రెవెన్యూ శాఖ ఈ భూమిపై అనుమతి లేకుండా విగ్రహ ప్రతిష్ఠాపన చేయరాదని హెచ్చరించినా, భూమిని వారి అధికారంలోకి తీసుకోవడంలో విఫలమైందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఫలితంగా ఒక వర్గం బుద్ధ విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు ప్రయత్నించగా, మరో వర్గం దానిని అడ్డుకొని ఘర్షణకు దిగింది. ఈ సమయంలో రాళ్లదాడి జరుగడంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.సమాచారం అందిన వెంటనే నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల, భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ హుటాహుటిన గ్రామానికి చేరుకుని భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ముధోల్ సీఐ మల్లేష్ నేతృత్వంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ శాంతి భద్రతలను సమృద్ధిగా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం గ్రామంలో పికెటింగ్ కొనసాగుతోంది. ఈ ఘటనపై స్పందించిన తహశీల్దార్ శ్రీకాంత్, ప్రభుత్వ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని ముందుగానే గ్రామస్తులకు తెలియజేశాం. భూమి రక్షణ కోసం అవసరమైన చర్యలు తీసుకున్నాం అని పేర్కొన్నారు. అయితే, రెవెన్యూ శాఖ చురుకైన చర్యలు తీసుకున్నుంటే ఈ ఘర్షణ జరిగినే అవకాశం ఉండేది కాదని పలువురు స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ భూముల రక్షణ ప్రభుత్వ విధానంగా కొనసాగుతుండగా, క్రియాత్మక స్థాయిలో నిర్లక్ష్యం కొనసాగడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి సమస్యలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఫీల్డ్ చైర్మన్ గా వాసాల జీవరత్నం



కమాన్ పూర్ మే 13 : ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా గోదావరిఖని ఫీల్డ్ చైర్మన్ గా పాస్టర్ వాసాల జీవరత్నం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఐఎంఐ సెక్రెటరీ అంకరి కుమార్ ప్రకటించారు. మంగళవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని కల్వరి చర్చిలో జరిగిన ఫీల్డ్ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఇరుగురాల జీవన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా దున్నపోతుల యోబు, సహాయ కార్యదర్శిగా పాస్టర్ పోతరాజు సొలోమోన్, కోశాధికారిగా వేల్పుల ఫీలిప్పు, కార్యవర్గ సభ్యులుగా పాస్టర్ బడికెల సాత్విక్, ఉప్పులేటి నెల్సన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి ఐఎంఐ సెక్రెటరీ అంకరి కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ఇండియా మిషన్ నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ఐఎంఐ మెయిన్ కమిటీ ఎన్నికలకు సిద్ధం కావాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో కమాన్ పూర్ కల్వరి చర్చి పాస్టర్ వడ్డేపల్లి స్వామి దాస్, పాస్టర్లు శ్రీనివాస్ ఐజక్, విక్టర్, దయాకర్ లతోపాటు సంఘ పెద్దలు విశ్వాసులు పాల్గొన్నారు

# ఏడు కాండాలు.. 24 వేల శ్లోకాలు..!!

- ఆ అరుదైనా, అపురూప ఘట్టం ఆవిష్కఅతానికి సమయం అవుతోన్న వేళ...
- మందమర్రి చరితలోనే స్థిర స్థాయిగా నిలిచిపోయే మహోజ్వల రామాయణ యాగ నిర్వహణ
- నడిచే నారాయణుడిగా పేరున్న చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగానే అన్ని కార్యాలు
- భద్రాచల ఆలయం నుండి ప్రధాన అర్చకుడి రాక - హనుమాన్ ప్రాముఖ్యత పై ప్రవచనం
- ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటున్న పంచముఖి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం
- పునీతులు కానున్న మందమర్రి పట్టణ ప్రజలు, హనుమాన్ దీక్ష స్వాములు

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 13:** ఆలయ ప్రాంగణాన అడుగు పెడితేనే ఆ ఒళ్ళు గగుర్పాటుకు గురయ్యి.. తన్మయత్వం ఆవహించడం చూస్తుంటాం. మనస్సు ప్రతిస్పందనే మారిపోయినట్టు గుర్తిస్తాం. అలాంటిది వందల సంఖ్యలో రుత్వికులు.. వేద పండితులు వేంచేస్తోంటే..వారి ప్రవచనాలు, వేద మంత్రాలు పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో మార్మోగిపోతోంటే.. నిర్మలమైన మనస్సు నిష్టతో భక్త పారవశ్యంలో ఓలలాడదు. అందులో మహాద్భుత మహా రామాయణంలోని ఏడు కాండాల యాగసారం.. సాక్షాత్తూ దృశ్య రూపంలో కళ్ళ ముందు ఆవిష్కృతం అవుతోంటే తిలకించే నయనాల తనివితీరదు.

మంచిర్యాల జిల్లా మందమర్రిలోని శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయం ఎన్నో మహిమల నిలయమని ప్రాశస్త్యాన్ని కలిగి ఉంది. ఎక్కడైతే రామాయణం, చాలీసా పారాయణం ప్రతిధ్వనిస్తుందో అక్కడ ఆ ఆంజనేయ స్వామి మహాత్మ్యాన్ని దీక్ష స్వాములు, భక్తులు ఏదో అనుభూతి రూపంలో పొందుతారని ప్రాశస్త్యి. ప్రాచుర్యంలో ఉంది కూడా. కొన్ని కొన్ని సందర్భాల్లో కొందరికి ఆ ఆంజనేయ స్వామి ప్రత్యక్ష దర్శనం ఇచ్చారనే ప్రత్యక్ష అనుభవాలు ఉన్నాయంటే నమ్మశక్యం కాదని పిస్తోంది. కపి, సింహ, వరాహ, అశ్వ, గరుడ ముఖములు కలిగి దషభుజుడై పది ఆయుధములను ధరించి భక్తుల అరిష్టములను తొలగించి అదే సమయాన శ్రీ రామభక్తిని పాదుగొలిపే మహోన్నత మూర్తి పంచముఖాంజనేయుడు. అందుకనే ఆ స్వామి ఉత్సవాలను ఘనంగా జరిపేందుకు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నారు. ఈ నెల 17న సాయంత్రం మొదలయ్యే రజతోత్సవ వేడుకలకు శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి మందమర్రికి రానున్నారు. అదే రోజు జీయర్ స్వామికి పూర్ణకుంభం స్వాగతం పలికిన అనంతరం.. సాయంత్రం పట్టణ వ్యాప్తంగా శోభాయాత్ర నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో.. తన లీలలతో ప్రభావితం చేస్తూ మహిమ గల స్వామిగా పేరొందింది ఈ పంచముఖి ఆంజనేయ స్వామియే..! రెండున్నర దశాబ్దాలుగా ఎన్నో కుటుంబాల ఇలవేల్పుగా.. మరెంతమందో భక్తుల కొంగు బంగారమై నిలుస్తోన్నా.. ఆంజనేయ స్వామి రజతోత్సవాలు పట్టణ ప్రజానీకానికి ఓ వరమని చెప్పాలి. నమ్ముకున్న వారి నారాయణుడిగా వెలుగొందుతున్న ఆ పంచముఖి మహిమలను ఒడిసి పట్టుకునేందుకు, ఆయన్నీ ప్రసన్నం చేసుకోవాలనే చింతన మనసులో రెక్కలు తొడుగుతోన్నా.. వేళ **'జననినాదం'..** ప్రత్యేక కథనం...

### 18వ తేదీన అగ్ని ప్రతిష్టతో ఆరంభం..

ప్రతిష్టాత్మక పంచముఖి ఆంజనేయ స్వామి రజతోత్సవాలు ఆద్యంతం అద్భుతమైన రీతిలో జరపాలని నిర్ణయించారు. 18వ తేదీన ఉదయం అగ్ని ప్రతిష్టతో హెూమాలు, యజ్ఞాలు మొదలు కానున్నాయి. 22వ తేదీ వరకు ఇష్ట కార్యం నెరవేర్చే ఆ ఆంజనేయ స్వామికి వివిదేష్టి సహిత హెూమాలు జరిపే బృహత్తర ఘట్టం త్వరలోనే ఆవిష్కృతం అవనుంది. వివిధ హెూమాలు, యజ్ఞాల నిర్వహణకు ప్రత్యేక పూజా సామాగ్రి సమకూర్చే పనులు ఊపందుకున్నాయి. హోమానికి అవసరమయ్యే రావి, మర్రి, మేడి, మోదుగా, ఉత్తరేణి, చంద్ర, మామిడి పుల్లలను సమకూర్చుకుంటున్నారు. అదేవిధంగా తాంబూలాలు, ధూప, దీప, హారతి పాత్రలు, శంకు చక్రాల కంచు చేఘంటువులు, ఇత్తడి కూజా బిందెలు తదితర లోహ సామాగ్రి తెప్పిస్తున్నారు. ఇవేకాకుండా ఊక, పుట్టమట్టి, ఊక, దర్భ కట్ట, ఊదు గొట్టం, విసనకర్ర, మామిడి కొమ్మలు, ఆవు పిడకలు ఆలయ సమీపంలో సమకూర్చుకుంటున్నారు. అదేవిధంగా సమిధలు, ధోవతులు.. ఆవు నెయ్యి, పోకలు, ఖర్జూరలు, కర్పూరం, కొబ్బరికాయలు, అరటి స్తంభాలు, మామిడి ఆకులు ఇలా ప్రతీ పూజా సామాగ్రి రజతోత్సవాల నిర్వహణ కోసం అందుబాటులో ఉంచనున్నారు.




### ఏడు కాండాలు ఇవిగో...

మహాభారతంలో పద్దెనిమిది పర్వాలు ఎంత ప్రీతిపాత్రమైనవో రామాయణంలో కాండాలకు అంతటి ప్రత్యేకత ఉంటుంది. రామాయణ ఇతిహాసంలో క్రోడీకృతమైనవి ఏడు కాండాలు. అందులో సుందరకాండ, అయోధ్య కాండ, కిష్కింధకాండలు కీలకమైనవిగా చెబుతారు. అదేవిధంగా ఉత్తరకాండ, అరణ్యకాండ, యుద్ధకాండ.. చివరిది బాలకాండ. వీటన్నింటినీ మిళితం చేస్తూ రామాయణ యాగం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నారు. పరమ పవిత్ర ఘట్టాలు.. సందర్భోచిత, చారిత్రక నేపథ్యం పురస్కరించుకునే ఈ అద్భుతమైన రామాయణ యాగం నిర్వహించడం పరిపాటి. ఇప్పుడు అంతటి ప్రాముఖ్యతను సంతరించుకున్నది పంచముఖి ఆంజనేయ స్వామి రజతోత్సవ మహా ఘట్టం. ఈ సందర్భాన్ని పరిగణనలోకి తీసుకునే పంచముఖి ప్రాంగణంలో రామాయణ యాగం జరపడానికి సకల ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఆలయంతో ఆత్మీయ దైవానుబంధం.. ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగిన వారంతా ఇంటి పండగగా ఉత్సవాలకు తలో చెయ్యి అందిస్తున్నారు. చేతనైన సాయం ఉడతాభక్తిగా ఊతమిస్తున్నారు. మొత్తానికి పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయ చరిత్ర పుటల్లోనే ఈ రజతోత్సవ వేడుక సువర్ణాక్షరాలతో లిఖించేదిగా అభివర్ణించవచ్చు.

# అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణ, వన్యప్రాణి రక్షణకు చర్యలు చేపట్టాలి

## మంత్రి కొండా సురేఖ



**వరంగల్, మే 13:** అడవుల్లో అగ్ని ప్రమాదాలు, నివారణ, వన్యప్రాణి సంరక్షణ చర్యలపై రాష్ట్ర అటవీ, పర్యారణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సంబంధిత ఉన్నతాధికారులతో సచివాలయంలోని తన ఛాంబర్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ జోన్ల సీసీఎఫ్ లు, అన్ని జిల్లాల డీఎఫ్ఓలతో మంత్రి సురేఖ వీడియో కాన్ఫరెన్స్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు ఏం పరికరాలు వాడుతున్నారని మంత్రి సురేఖ ఆరాతీశారు. ఒకేసారి పెద్ద అగ్ని ప్రమాదాలు జరిగితే వాటిని నివారించేందుకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయా అని మంత్రి అడిగి తెలుసుకున్నారు.ఏ జిల్లాలో ఎక్కువ అగ్నిప్రమాదాలున్నాయి... వాటి వల్ల వన్యప్రాణులు ఇబ్బందులు పడకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారని మంత్రి సురేఖ అడుగగా వైల్డ్ లైఫ్ బోర్డు ఉన్నతాధికారులు వివరించారు.వేసవి దృష్ట్యా అడవుల్లో, జూ లలో వన్యప్రాణుల, ఇతర జంతవులకు తగిన తాగునీటి సదుపాయాల కల్పన ఉందా అని మంత్రి అడిగారు.అయితే, ఈ వేసవిలో జంతువుల కోసం 2,168 నీటి గుంతలు ఏర్పాటు చేసినట్టు మంత్రికి అధికారులు వివరించారు.నీటి గుంతల్లోకి నీటిని ప్రతిరోజూ ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా ఎప్పటికప్పుడు తీసుకువస్తున్నట్టు వివరించారు.నెహ్రూ జూ పార్కు, వరంగల్ జూ పార్కులలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్న మంత్రి సురేఖ ఆదేశించారు. వన్యప్రాణులకు నీటి విషయంలో, ఆహారం విషయంలో ఎటువంటి అశ్రద్ధ వహించద్దని అధికారులకు మంత్రి సురేఖ ఆదేశించారు. ప్రత్యేకంగా నీటి లభ్యత ఉన్న ఆహార పదార్థాలు, పండ్లను(దోసకాయ, పుచ్చకాయ వంటి) వాటికి ఆహారం అందజేయాలని సూచన. ఈ వీడియో కాన్ఫరెన్సు సమావేశంలో పీసీసీఎఫ్(హెఓఎఫ్ఎఫ్ డాక్టర్.సువర్ణ, పీసీసీఎఫ్ (వైల్డ్ లైఫ్) ఈలు సింగ్ మేరు, పీసీసీఎఫ్( స్కీమ్స్) జవహర్, వైల్డ్ లైఫ్ ఓఎస్డీ శంకరన్, నెహ్రూ జూ పార్క్ డైరెక్టర్ సునీల్ హీరామత్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**ప్రభుత్వ నిబంధనలకు లోబడే వరి ధాన్యాన్ని తూకం వేయాలి**
**తూకం వేసిన ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించాలి**
**పెగడపల్లి మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన డిసిఒ**





పెగడపల్లి (ధర్మపురి):మే 13 : జగిత్యాల జిల్లా పెగ డపల్లి మండలంలోని నందగిరి, అయితుపల్లి గ్రామాలలో పిఎసిఎస్, ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెగడపల్లి మండల తహసిల్దార్ రవీందర్ నాయక్, ఎఎంసి చైర్మన్ బుర రాములు గౌడ్ లతో కలిసి జగిత్యాల డిసిఒ మనోజ్ కుమార్ మంగళవారం తనిఖీ చేసి, కొనుగోళ్లు జరుపుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా డిసిఒ మనోజ్ కుమార్ మాట్లాడు తూ.. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో హమాలీలను పెంచి త్వరితగతిన వరి ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని, ప్రభుత్వ నిబంధనలకు లోబడే తూకం వేయాలని, తూకం వేసిన ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు పంపించాలని, వరి ధాన్యం కొనుగోళ్లలో రైతులు ఇబ్బందులు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. గన్ని బ్యాగుల సమస్య ఉందని డిసిఒ దృష్టికి రైతులు తీసుకురాగా, అలాంటిదేమి లేదని, తూకం వేసిన వెంటనే గన్ని బ్యాగులను కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేస్తున్నామని రైతులకు డిసిఒ వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, తూకం వేసిన ధాన్యం బ్యాగులు అకాల వర్షానికి తడవకుండా టార్ఫాలిన్ కవర్లతో కప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్లు తౌటు లావణ్య - గంగాధర్, చాట్ల విజయభాస్కర్, మ్యాకల మల్లయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పటేల్ సత్యనారాయణరెడ్డి, ఐలేని వంశీధర్ రావు, గోపు అశోక్ రెడ్డి, సుంకరి రవి, తడగొండ తిరుపతి, తడగొండ కుమార్, మూల రాంరెడ్డి, ధనాల సురేష్ యాదవ్, ముషిర నిక్షిత్ రెడ్డి, పలుమారు అంజయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

# పుష్కరాల్లో ఎన్ డీ ఆర్ ఎఫ్ సేవలు



జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి మే 13: సరస్వతి పుష్కరాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సేవలు వినియోగించనున్నట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద కుమార్ తెలిపారు. మంగళవారం కాళేశ్వరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం, భక్తులు పుష్కర స్నానాలు చేయు నది త్రివేణి సంగమం, గోదావరి ఘాట్, దేవాలయం, బందోబస్తు ప్రణాళిక తదితర రక్షణ ఏర్పాట్లు పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సరస్వతి నదీ పుష్కర మహోత్సవాల సందర్భంగా భక్తులకు అత్యుత్తమమైన భద్రత మరియు అత్యవసర సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుండి 25వ తేదీ వరకు కాళేశ్వరంలో జాతీయ, రాష్ట్ర విపత్తులు దళ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఎన్డిఆర్ ఎఫ్ ఒక టీము 34 మంది, ఎస్డీ ఆర్ ఎఫ్ రెండు టీములు 66 మంది సిబ్బంది మూడు షిఫ్టుల్లో 24%శ%7 విధులు నిర్వహిస్తారని తెలిపారు. సరస్వతి పుష్కరాల సమయంలో ఏదైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు వెంటనే స్పందించి తక్షణమే సేవలు అందించేందుకు జాతీయ విపత్తుల స్పందనా దళం ఎన్ డీ ఆర్ ఎఫ్ మరియు రాష్ట్ర విపత్తుల స్పందనా దళం ఎస్ డీ ఆర్ ఎఫ్ బలగాలను వివిధ ఘాట్ల వద్ద సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు. రెండు టీములు ఘాట్స్ వద్ద ఒక టీము దేవాలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రద్దీ నియంత్రణకు సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు భద్రతా నిబంధనలను పాటిస్తూ, అధికారుల సూచనల ప్రకారం పుష్కర స్నానాలు చేయాలని ఆయన సూచించారు. భక్తులు ప్రమాద హెచ్చరికల సూచికలు దాటి నదిలోకి వెళ్లకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పారిశు ద్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. పుష్కరాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు అత్యంత ముఖ్యమని ఎప్పటి కపుడు వ్యర్థాలను తొలగిస్తూ పరిశుభ్రంగా ఉంచాలని, నది, దేవాలయ పరిసరాలు మొత్తం జల్లెడ పట్టి పరిశుభ్రం చేయాలని, వ్యర్థాలు తొలగింపు పర్యవేక్షణ కు ప్రత్యేక అధికారులు ద్వారా పర్యవేక్షణ చేయాలని సూచించారు. పారిశుద్ధ్య. కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాలని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ఈ సత్యనారాయణ, జిల్లా అగ్నిమాపక అధికారి కెవి సతీశ్ కుమార్, తెలంగాణ రీజన్ ఎన్డి ఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ డిప్యూటీ కమాండెండ్ దామోదర్ సింగ్, కాటారం డిఎస్పీ రామిరెడ్డి, దేవస్థానం ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

## ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ చంద్రు నాయక్



బయ్యారం, మహబూబాబాద్, ప్రతినిధి (మే13) న్యూస్ :యువత వారి భవిష్యత్తు మరియు దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాల పై ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ చేపట్టనున్న కార్యక్రమం అభినంద నీయమని ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. మంగళవారం బయ్యారం మండలం లక్ష్మీ నరసింహపురం గ్రామంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానుకోట జిల్లా వ్యాప్తంగా చేపట్టనున్న మాదకద్రవ్యాలు, గుట్కా వ్యతిరేక కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్ మరియు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సుధీర్ రాంనాథ్ కేకన్ తో కలిసి ఆవిష్కరించి జిల్లా వ్యాప్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిసలై భౌతికంగా మానసికంగా క్షీణించి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఇది ఒక సామాజిక సమస్యగా దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మరియు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సుధీర్ రాంనాథ్ కేకన్ ఉమ్మడిగా మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బానిసత్వంతో నేర ప్రవృత్తి పెరిగిపోవడంతో పాటు, చదువు ఉద్యోగం లాంటి లక్ష్యాలకు దూరమవుతున్నారని, మాదకద్రవ్యాల నిలువ, సరఫరా, రవాణా ప్రక్రియలో ఎవరైతే భాగస్వాములు అవుతారో వారికి కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. మాదకద్రవ్యాలు మత్తు పదార్థాల వ్యతిరేక సదస్సుల నిర్వహణలో ప్రభుత్వ సహకారం తప్పనిసరిగా ఉంటుందని మన జిల్లాను డ్రగ్స్ మరియు గుట్కారహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మానుకోట శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్, జిల్లా వ్యాప్త కార్యక్రమ రూపకర్త డాక్టర్ పరికిపండ్ల అశోక్, డిఎస్పి తిరుపతిరావు, భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ఆడెపు రాజేంద్ర ప్రసాద్ , ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ తదితరులు పాల్గొన్నారు.

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem (Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.